# సూర్య


www.suryaa.com

రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్

మంగళవారం 30 ఏప్రిల్ 2024

పేజీలు : 10


## అధికారులు ప్రతి రోజు గ్రామాలను పర్యవేక్షించాలి : కలెక్టర్ సి. నారాయణ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఎప్రిల్ 29): జిల్లాలో ఎన్ఆర్ఇజిఎస్ పనులలో జాప్యం జరుగకుండా లేబర్ సమీకరణ చేస్తూ లక్ష్యం మేరకు అంచన ప్రకారం ముందుకు వెళ్ళాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. సోమవారం టెలి కాన్ఫరెన్సు ద్వార మాట్లాడుతూ ఎక్కడైతే మిషన్ బగీరథ వాటర్ సరపరా లో సమస్య ఏర్పడితే వెంటనే అధికారులు స్పందించి త్రాగు నీటి సరపరా కు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలనీ అధికారులకు ఆదేశించారు. ప్రతి రోజు లేబర్ సమీకరణ జరగె విధంగా చర్యలు తీసుకోవాలని, ఏంపిడిఓలు, ఏంపిఓలు ప్రతి రోజు మీా పరిదిలో ఉన్న గ్రామాలను పర్యవేక్షించాలని, గ్రామాలలో రైతులు పొలాలకు వెళ్ళే రోడ్డు పనులు రైతులతో సమన్వయ పరుచుకొని పూర్తి చేసేం దుకు చర్యలు తీసుకోవాలని, గ్రామాలలో భూమి చదును చేయడం ,పొలాలకు వెళ్ళే దారులను క్లియర్ చేసి మిగతా 2లో

# ఆగస్టు 15 కల్లా రైతు రుణమాఫీ

- పచ్చి అబద్ధాలకోరు హరీష్ రావు
- నరేంద్ర మోడీ ఇచ్చిన వాగ్దానాలు నిలబెట్టుకోలేదు
- స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



ధారూర్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 29): ఆగస్టు 15 కల్లా రైతు రుణమాఫీ చేసి తీరుతామని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు.సోమవారం పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్నర్ రోడ్ షో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వికారాబాద్ నియోజకవర్గం శాసనసభ్యుడు గడ్డం ప్రసాద్ కుమార్,చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి,మాజీ ఎమ్మెల్సీ,చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల వికారాబాద్ నియోజకవర్గ కోఆర్డినేటర్ యాదవ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని తెలిపారు. ఆరు గ్యారెంటీలలో ఒకటైన రైతు రుణమాఫీని ఆగస్టు 15 కల్లా చేసి తీరుతామని ఆయన అన్నారు. నరేంద్ర మోడీ ఇచ్చిన వాగ్దానాలు నిలబెట్టుకున్నాడా అని అన్నాడు.పచ్చి అబద్దాలకోరు హరీష్ రావు అని ఎద్దేవా చేశారు. అధికారంలోకి వచ్చి మూడు నెలలే అవుతుందని ఇంకా పసిపిల్ల లాంటి ప్రభుత్వమని ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి రఘువీర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి పట్లొళ్ల రాములు, మైనార్టీ నాయకుడు బాబా ఖాన్,బుజ్జయ్య గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,ప్రజా ప్రతినిధులు,అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు,కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

### మల్కాజిగిరి పార్లమెంట్ బరిలో

# 22 మంది అభ్యర్థులు

## 15 మంది అభ్యర్థుల నామినేషన్ల ఉపసంహరణ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 29): పార్లమెంట్ ఎన్నికల్లో మరో ప్రధాన ఘట్టం ముగిసింది. సోమవారం నామినేషన్ల చివరి రోజున మల్కాజిగిరి పార్లమెంట్ నియోజవర్గం అభ్యర్థులుగా నామినేషన్లు సమర్పించిన వారిలో 15 మంది స్వతంత్ర అభ్యర్థులు నా మి నే ష న్ ్ల ఉపసంహరించుకోగా, 22 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. ఈ మేరకు మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ వివరాలు వెల్లడించారు. మల్కాజ్గిరి నియోజకవర్గ స్థానానికి దాఖలైన నామినేషన్లను పరిశీలన (స్క్రూటీని) అనంతరం మల్కాజ్గిరి 114 మంది అభ్యర్థులు 177 నామినేషన్ దాఖలు చేయగా పరిశీలన లో 77 మంది అభ్యర్థుల నామినేషన్ లు తిరస్కరించగా,37 మంది అభ్యర్థుల నామినేషన్లు ఆమోదించడం జరిగిందని, సోమ వారం రోజు జరిగిన విత్ డ్రా లో 15 మంది అభ్యర్థులు ఉపసంహరించుకోగా, 22 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారని,ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థుల సమక్షంలో సింబల్ లను కేటాయించడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి గౌతం తెలిపారు. మిగతా 2లో

# భారీగా పట్టుబడ్డ నగదు



శంకరపల్లి మేజర్ న్యూస్( ఏప్రిల్ 29) శంకర్పల్లి మోకిలా పోలీస్ స్టేషన్ పరిధిలోని కొల్లూరు గేట్ వద్ద భారీగా నగదు పట్టుబడింది. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మోకిలా పోలీసులు మరియు ఎస్ ఓ టి పోలీసులు కొల్లూరు గేట్ వద్ద వాహనాలను తనిఖీ చేసే సమయంలో ఓ కారులో రూపాయలు 15 లక్షల నగదు పట్టుబడింది. నగదు తో పాటు కారును ఎస్వోటీ పోలీసులు మోకిలా పోలీసులకు అప్పగించారు. మోకిలా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## మాజీ మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ ఎం మాజీ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్

గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 29) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ మాజీ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్, కార్పొరేటర్‌లు పాపయ్య యాదవ్, బుర్ర సాగర్‌గౌడ్, గోకరి సురేష్‌గౌడ్‌లు సొంత గూటికి చేరారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాగానే బీఆర్ఎస్ పార్టీలోని నాయకులు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. గతంలో అవిశ్వాస తీర్మానం సమయంలో కాంగ్రెస్ పార్టీ మద్దతు కోసం మాజీ మేయర్ పార్టీ మారారు. ఈ క్రమంలో అవిశ్వాస తీర్మానంలో కార్పొరేటర్ లతా ప్రేమ్‌గౌడ్ నెగ్గడంతో మాజీ మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ ఖండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ మాట్లాడుతూ.. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించేందుకు కృషి చేయడం జరుగుతుందని వివరించారు. ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం జరిగిందని వెల్లడించారు.



## మణికొండలో బిఆర్ఎస్ పార్టీ సమావేశం..



మణికొండ, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 29): మణికొండ మున్సిపల్‌లోని స్థానిక ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటుచేసిన సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రజలకు ఇచ్చిన హమీలను ఎలా బురిడి కొట్టించిందో చూపెట్టాలని అన్నారు. ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టితో కాసాని జ్ఞానే శ్వర్‌ని గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జి పురుషొత్తం, మాజీ ఎంపిపి మల్లేష్, ఫ్లోర్ లీడర్ రామక్రిష్ణారెడ్డి, బీఆర్ ఎస్ పార్టీ మున్సిపల్ శాఖ అధ్యక్షులు బుద్దొలు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

సూర్య

మంగళవారం
30 ఏప్రిల్ 2024

## గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్న కాంగ్రెస్ పార్టీ

**ఎంపీ రంజిత్ రెడ్డి గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ నాయకుల ప్రచారం**



శంకర్పల్లి మేజర్ న్యూస్( ఏప్రిల్ 29) చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ రంజిత్ రెడ్డి గెలువు లక్ష్యంగా గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రచారాన్ని జోరుగా నిర్వహిస్తున్నారు. సోమవారం రోజున శంకర్పల్లి మండలంలోని టంగుటూరు గ్రామంలో పీసీసీ కార్యదర్శి ఉదయ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో శంకర్పల్లి మండలం మరియు మున్సిపల్ నాయకులు ఉదయం నుండి గ్రామాలలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. పీసీసీ కార్యదర్శి ఉదయ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డిని ప్రజలు ఆదరించాలని అన్నారు. చేవెళ్ల ఎంపీగా రంజిత్ రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందుతున్నారని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఇంటింటి ప్రచారాన్ని జోరుగా నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు ప్రకాష్ గుప్తా, మండల పార్టీ ఉపాధ్యక్షుడు నసరుద్దీన్, ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ప్రశాంత్, నాయకులు అనంతరెడ్డి, ఎజాస్, పాండురంగారెడ్డి, శ్రీధర్, శ్రీశైలం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో శెట్టిపల్లి సత్యం టీంకు మొదటి బహుమతి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 29 )చరికొండ గ్రామంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వాలిబాల్ టోర్నమెంట్ లో వివిధ ప్రాంతాల నుంచి 45 జట్లు పాల్గొన్నాయి. ఈ టోర్నమెంట్ లో పోటాపోటీగా క్రీడాకారులు తలపడ్డారు. ఇందులో భాగంగా ఆమనగల్లు మండలంలోని శెట్టిపల్లి గ్రామానికి చెందిన సత్యం టీం రాష్ట్రస్థాయిలో మొదటి బహుమతి గెలుచుకుంది. ఈ సందర్భంగా సోమవారం శెట్టిపల్లి మాజీ సర్పంచ్ ఎగిరిశెట్టి గోదాదేవి సత్యం ఆధ్వర్యంలో మొదటి బహుమతి పొందిన క్రీడాకారులను ఘనంగా శాలువలు పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ లో శెట్టిపల్లి టీం మొదటి బహుమతి గెలుపొందడం పట్ల టీం సభ్యులందరికీ అభినందనలు తెలిపారు.

### మండుతున్న ఎండలు.. శీతలపానీయాలకు పెరుగుతున్న డిమాండ్



ఆమనగల్లు మేజర్ న్యూస్ (ఏప్రిల్ 29 )ఏప్రిల్ చివరి వారంలో ఎండలు ముదరడంతో ప్రజలు మూగజీవాలు అల్లాడు తున్నాయి. గడిచిన మూడు రోజులుగా ఎండలు తీవ్రతరం కావడంతో తాగునీటి కోసం ఇబ్బందులు తప్పడం లేదు.. ప్రజలు మాత్రం చల్లదనాన్ని ఇచ్చే శీతల పానీయాలకు డిమాండ్ పెరిగింది. దీంతో కొబ్బరి బోండాలు పండ్ల, చెరుకు రసాలు, ఐస్ క్రీమ్ లు పలు విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. శీతల పానీయాలు, వాటర్ ప్యాకెట్లు బాటిళ్ల విక్రయాలు ఊపందుకున్నాయి. ఆమనగల్లు పట్టణంలోని హైదరాబాద్ – శ్రీశైలం జాతీయ రహదారికి ఇరువైపులా పలు పండ్ల దుకాణాలు శీతల పానీయాల దుకాణాల వద్ద ఎండ వేడిమికి తాళలేక ప్రజలు అధిక సంఖ్యలో కొనుగోలు చేస్తున్నారు. స్థానికంగా కొబ్బరి బోండాలు తగినంత దిగుమతి కాకపోవడంతో బెంగుళూరు, కోనసీమ నుంచి విక్రయదారులు తీసుకొస్తున్నారు. దీంతో కాయ నాణ్యతను బట్టి రూ. 40 నుండి రూ. 60 వరకు కొబ్బరి బొండం ధర పలుకుతుంది. పండ్ల రసాయనాలను రూ. 20 నుండి 40 వరకు పలు పండ్ల రసాలను విక్రయిస్తున్నారు. వుచ్చకాయ వ్యాపారం కూడా జోరుగా సాగుతుంది కాయనుబట్టి కిలో రూ.40 నుండి రూ 60 వరకు మార్కెట్లో లభ్యమవుతున్నాయి. దీనికి తోడు పెరుగు దుకాణాలు.. ఐస్ క్రీమ్ దుకాణాలలో కూడా ప్రజలతో నిత్యం కళకళలాడుతుంది ఏది ఏమైనా ఎండలు విపరీతంగా ముదరడంతో ప్రజలు మూగజీవాలు అల్లాడుతున్నాయి.

## 18వ డివిజన్‌లో కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి ఇంటింటి ప్రచారం



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 29): కాంగ్రెస్ అభ్యర్థిని విజయానికి ఇంటింటి ప్రచారం చేసిన కార్పొరేటర్ కవితా బాల్ రెడ్డి. మహేశ్వరం నియోజకవర్గం లోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 18వ డివిజన్ కార్పొరేటర్ ఆధ్వర్యంలో చేవెళ్ల పార్లమెంటరీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి విజయానికి సోమవారం ఇంటింటి ప్రచారం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ....నియోజకవర్గ పరిధిలోని మీర్పేట్ 18వ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి నాయకత్వాన్ని బలపర్చాలని అలాగే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కాలనీవాసులను కోరారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ 18వ డివిజన్ కార్పొరేటర్ చల్లా కవితా బాల్రెడ్డి తోపాటు కార్తీక్ రెడ్డి భాస్కర్, శేఖర్, శీను, బాలాజీ, కాలనీవాసులు వెంకటరెడ్డి సుగుణమ్మ ఆయిల్ రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలు ఇంటింటి ప్రచారం కొనసాగించారు.

### అత్యాచార కేసులో నిందితుడికి 20 సంవత్సరాలు జైలు శిక్ష

మంచాల, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 29): ఓ మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన నిందితుడికి రంగారెడ్డి జిల్లా స్పెషల్ ఫోక్సో కోర్టు సోమవారం 20 సంవత్సరాలు జైలు శిక్ష విధించడం జరిగింది. మంచాల ఇన్స్పెక్టర్ బలు నాయక్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మంచాల మండలంలోని లోయపల్లి గ్రామానికి చెందిన బూడిద బాల నరసింహ, తండ్రి రామయ్య వయస్సు43, 2016లో తన బంధువు ఇంటికి వచ్చిన మానసిక పరిస్థితి సరిగ్గా లేని బాలికపై అత్యాచారానికి పాల్పడ్డాడు. అతనిపై అప్పటి మంచాలసీఐ గంగాధర్ కేసు నమోదు చేయడం జరిగింది. ఈ కేసు విషయంలో విచారణ అనంతరం ఫోక్సో చట్టం ప్రకారం తొమ్మిదవ అదనపు కోర్టు 20 సంవత్సరాలు జైలు శిక్ష 25000 జరిమానా విధించింది. అదేవిధంగా బాధితురాలికి 10 లక్షల రూపాయలు ఆర్థిక సాయం ప్రకటించింది. ఇట్టి కేసులో నిందితునికి శిక్ష పడటం లో అడిషనల్ పిపి కోమలత , సిడిఓ రాజేశ్వరి ని ఇన్స్పెక్టర్ గారు అభినందించారు.

### మల్కాజిగిరి పార్లమెంట్ బరిలో

## 22 మంది అభ్యర్థులు

**మొదటిపేజీ తరువాయి...** ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థుల వివరాలు

1.పట్నం సునీత మహేందర్ రెడ్డి, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్, 2. ఈటల రాజేందర్, భారతీయ జనతా పార్టీ, 3. రాగిడి లక్ష్మారెడ్డి, భారత రాష్ట్ర సమితి 4.శీలం అనిత, బహుజన్ సమాజ్ పార్టీ 5. కొండా అప్పారావు,రాష్ట్ర సామాన్య ప్రజా పార్టీ, 6. చామకూర రాజయ్య అలియాస్ పిడికిలి రాజు, సోషల్ జస్టిస్ పార్టీ ఆఫ్ ఇండియా 7. జువ్వా ఫణికుమార్, జై భారత్ నేషనల్ పార్టీ 8. పెద్దపల్లి సందీప్, భారతీయ యువకుల దళం 9.బోయిన దుర్గాప్రసాద్ యాదవ్, ధర్మ సామాజ్ పార్టీ 10.నక్క యాదీశ్వర్, తెలంగాణ పబ్లికన్ పార్టీ11. నర్రా సుఖేందర్ రెడ్డి, విద్యార్థుల రాజకీయ పార్టీ 12. కంటే సాయన్న, స్వతంత్ర అభ్యర్థి 13. చిరిపిరెడ్డి రమేష్, స్వతంత్ర అభ్యర్థి 14. దొంతుల బిక్షపతి స్వతంత్ర అభ్యర్థి 15. పెసరి కాయల పరీక్షిత్తురెడ్డి, స్వతంత్ర అభ్యర్థి 16.బంజపల్లి సుధారాణి స్వతంత్ర అభ్యర్థి 17.మౌతం సంపత్ ,స్వతంత్ర అభ్యర్థి 18. రాజేష్ మిశ్రా శివ్, స్వతంత్ర అభ్యర్థి 19. తల్లాడ వెంకటేశ్వర్లు స్వతంత్ర అభ్యర్థి 20. పెంద్యాల శేష సాయి వరప్రసాద్, స్వతంత్ర అభ్యర్థి 21. భారత సుదర్శన్, స్వతంత్ర అభ్యర్థి 22. ఆర్. సుబెందర్ సింగ్, స్వతంత్ర అభ్యర్థి. మల్కాజిగిరి జిల్లా నియోజకవర్గ ఎన్నికల బరిలో ఈ అభ్యర్థులు ఉన్నారని జిల్లా ఎన్నికల అధికారి గౌతం తెలిపారు.

## మణికొండలో బిఆర్ఎస్ పార్టీ సమావేశం..



## కాంగ్రెస్ పార్టీలో చేరికలు



కందుకూరు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 29 ):పార్లమెంట్ ఎన్నికల సమీపిస్తున్న వేళ చేరికలు ఊపందుకున్నాయి. సోమవారం కందుకూరు మండలం దెబ్బడగూడ గ్రామానికి చెందిన వివిధ పార్టీ నాయకులు టీపీసీసీ ప్రచార కమిటీ సభ్యులు ఏనుగు జంగారెడ్డి ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీలో చేరారు పార్టీలో చేరిన వారు రాములు నాయక్, గోపి నాయక్, తార్య నాయక్, సత్య నాయక్, కిషన్ నాయక్, చిన్నా నాయక్, 50 మందితో కాంగ్రెస్ పార్టీలో చేరారు.కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ ఏనుగు శ్రావణి, సీనియర్ నాయకులు సామ వెంకట్ రెడ్డి, జగదీశ్ రెడ్డి, మల్లేపల్లి ప్రభాకర్, నీలం వెంకటేష్, నాగిల్ల రవి, జైపాల్ రెడ్డి, కుమార్, ఈ. జంగారెడ్డి, జిల్లా యువ నాయకుడు కొలను విఘ్నేశ్వర్ రెడ్డి, ఈ. వెంకట్ రెడ్డి, మల్లేపల్లి బలరాం, మల్లేపల్లి సురేష్, కుమ్మరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### అధికారులు ప్రతి రోజు గ్రామాలను పర్యవేక్షించాలి : కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

***మొదటిపేజీ తరువాయి...*** మట్టి రోడ్డు వేయడం, ముళ్ళ పొదలు తొలగించడం గ్రామ పరిసుభ్రత , త్రాగు నీరు, విద్యుత్, వీది లైట్లు, నర్సరీ , హరితాహారం మొదలైన గ్రామ సమస్యలపై సమావేశాలు ఏర్పాటు చేసి సమస్య పరిష్కరించే విదంగా ముందుకు వెళ్ళాలని అన్నారు. గ్రామాలలో గ్రామ ప్రజలకు ఉపయోగపడే విదంగా ,గ్రామ స్తాయిలో పరిపాలన పరంగా పనులు చేయాల్సిన బాధ్యత మీ అందరిపై ఉందని అన్నారు. ఎన్ఆర్ఇజిఎస్ పనులలో లేబర్ సమీకరణ చేస్తూ అనుకున్న లక్ష్యం చేరుకోవాలని అన్నారు. లేబర్ మోబిలైసేషన్ తక్కువ ఉన్న గ్రామాలపై ద్రుష్టి సారించాలని అధికారులకు ఆదేశించారు. పూర్తి చేసిన పనులన్నింటికి ఎఫ్టిఓ జనరేట్ చేయాలనీ అధికారులకు ఆదేశించారు. ఈ సందర్బంగా కొంతమేరకు గ్రామాలలో అభివృద్ధి జరిగిందని, ఇంకా కొన్ని గ్రామాలలో పనులు జరగాల్సి ఉందని అన్నారు. ఈ సందర్బంగా మండలం వారిగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ టెలి కాన్ఫరెన్సులో డిఆర్డిఏ శ్రినివాష్, డిపిఓ జయసుధ, ఎంపిడిఓలు, ఎంపిఓలు సంబంధిత అదికారులు తదితరులు ఉన్నారు.

### స్టాండర్డ్ క్యాపిటల్ మార్కెట్స్ లిమిటెడ్ బోర్డు ప్రత్యేక డివిడెండ్ కోసం ప్రకటన జారీ

Standard Capital
Markets Limited

సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఆర్థిక సేవల రంగంలో అగ్రగామిగా ఉన్న స్టాండర్డ్ క్యాపిటల్ మార్కెట్స్ లిమిటెడ్, ప్రత్యేక డివిడెండ్ ప్రకటనను పరిశీలించేందుకు తమ బోర్డు ఏప్రిల్ 30న సమావేశ మవుతుందని ప్రకటించింది. ప్రిఫరెన్షియల్ ఇష్యూ/రైట్స్ ఇష్యూ/లేదా ఏదైనా ఇతర మోడ్ ద్వారా ఈక్విటీ షేర్లు/కన్వర్టబుల్ సెక్యూరిటీల జారీని కూడా బోర్డు పరిశీలిస్తుంది లేదా పరిగణించవచ్చు లేదా సరిపోతుందని భావించవచ్చు.అంతకుముందు, కంపెనీ 10:1 నిష్పత్తిలో స్టాక్ స్ప్లిట్ను (ముఖ విలువ. 10 యొక్క 10 షేర్లను ముఖ విలువ తో10 షేర్లుగా విభజించడం) మరియు 2:1 నిష్పత్తిలో ( ముఖ విలువ యొక్క రెండు బోనస్ షేర్ని) బోనస్ జారీ చేసింది. .1 కలిగి ఉన్న ముఖ విలువ యొక్క ప్రతి ప్రస్తుత ఈక్విటీ షేరుకు.స్టాండర్డ్ క్యాపిటల్ మార్కెట్స్ లిమిటెడ్ ఆర్థిక సేవల రంగంలో అగ్రగామిగా ఉంది. ప్రతి క్లయింట్ యొక్క ప్రత్యేకతను ఆలింగనం చేసుకుంటూ, వ్యక్తిగతీకరించిన, వృాఎత్తిపరమైన సేవలను అందించడానికి కంపెనీ స్థిరంగా కృాఎషి చేస్తుంది. ప్రతి పరస్పర చర్యలో చైతన్యాన్ని వెదజల్లుతూ అత్యుత్తమ వృాఎత్తిపరమైన నిబంధనలు మరియు అభ్యాసాలకు కఠినంగా కట్టుబడి, ప్రతి క్లయింట్కు ఇది అచంచలమైన నిబద్ధతను సమర్థిస్తుంది. కంపెనీ విభిన్న శ్రేణి వ్యక్తిగత రుణాలను అందిస్తుంది, ఇది పోటీతత్వాన్ని మాత్రమే కాకుండా సౌకర్యవంతమైన రీపేమెంట్ నిబంధనలను కూడా అందిస్తుంది. వారి మద్దతుతో, ఖాతాదారులు తమ లక్ష్యాలను గందరగోళం లేదా ఆందోళన లేకుండా నమ్మకంగా కొనసాగిం చగ లరు. ఆర్థిక సహాయాన్ని కోరుకునే వ్యాపారాల కోసం, కంపెనీ సౌకర్యవంతమైన ఓవర్డ్రాఫ్ట్ ఎంపికలతో వ్యాపార రుణాలను పొడిగిస్తుంది.సత్వర ఆర్థిక సహా యాన్ని అందించడం ద్వారా, సులభంగా వ్యాపార వృాఎద్ధిని పెంపొందించడం ద్వారా పోటీలో ముందంజలో ఉండటానికి కంపెనీ ఖాతాదారులకు అధికారం ఇస్తుంది. ఫ్లెక్సీ ఓవర్డ్రాఫ్ట్ ఫీచర్ నగదు ప్రవాహ నిర్వహణను సులభతరం చేస్తుంది, అవసరమైన విధంగా నిధులను సులభంగా యాక్సెస్ చేయడానికి అనుమతిస్తుంది మరియు సాంప్రదాయ రుణ దరఖాస్తుల సంక్లిష్టతలను తొలగిస్తుందనీ సంస్థ ప్రతినిదులు తెలిపారు.

# నిత్యం ప్రజాసేవలో ఉండే కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించండి

- భారతదేశాన్ని ప్రపంచ ంలోనే ఆదర్శంగా నిలుపుతున్న మోడిని మరోసారి ప్రధానిని చేయాలి
- కొండా సంగీత రెడ్డి వెల్లడి
- వికారాబాద్‌లో నిర్వహించిన రంగవల్లిలో పాల్గొన్న కొండా సంగీతారెడ్డి



రంగోళి కార్యక్రమంలో పాల్గొన్న సంగీతారెడ్డి.

వికారాబాద్,మేజర్‌న్యూస్(ఏఫ్రిల్29)ఃనిత్యం ప్రజాసేవలో ఉండే బీజేపీ చేవెళ్ల పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కొండా విశ్వేశ్వర్ రెడ్డి సతీమణీ కొండా సంగీత రెడ్డి తెలిపారు.సోమవారం ఆమె ఎన్నికల ప్రచారంలో భాగంగా బుగ్గ రామలింగేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం వికారాబాద్ పట్టణంలోని రాజీవ్ గృహకల్ప, రామయ్యగూడ ఎంఐజీ ప్రాంతాల్లో నిర్వహించిన ముగ్గుల రంగోలీ కార్యక్రమం లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుత.... భారతీయ సంస్కృతీ, సాంప్రదాయాలను కాపాడడంలో మహిళల పాత్ర అమూల్యమైన దని అన్నారు. భారతదేశ గొప్పతనాన్ని ప్రపంచదేశాలకు చాటి చెప్పారని ఆమె తెలిపారు. భారతదేశాన్ని ప్రపంచదేశాలకు ఆదర్శంగా నిలుపుతున్న నరేంద్రమోదీని మరోసారి ప్రధానిని చేయాల్సిన బాధ్యతన మనందరిపై ఉందని ఆమె అన్నారు.ప్రపంచంలోని అగ్రరాజ్యాల అధినేతలు కూడా ఇవాళ నరేంద్రమోదీని విశ్వగురుగా కీర్తిస్తున్నారని ఆమె అన్నారు. దేశాన్ని అభివృద్ధిపథంలో నడిపిచడానికి నరేంద్రమోదీని, చేవెళ్లను ప్రగతి మార్గంలో పయనించజేయడానికి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించాలని ఆమె కోరార.కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి చేవెళ్ల ప్రాంతంపై ఎనలేని అభిమానమని, అందుకే ఆయన నిత్యం ప్రజా సేవలోనే ఉంటారని ఆమె చెప్పారు. మే 13న జరగనున్న పోలింగ్ లో మహిళంతా పెద్దసంఖ్యలో పాల్గొని కమలపువ్వు గుర్తుకు ఓటు వేసి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ బీజేపీ జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి,కౌన్సిలర్ టి.శ్రీదేవి సధానంద రెడ్డి,పట్టణ అధ్యక్షుడు నరోత్తంరెడ్డి,నాయకులు రాజేందర్ రెడ్డి,శిరిష,పోకల సతీష్,సుచరిత రెడ్డి,పలువురు మహిళా మోర్చా నాయకురాళ్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

★ చేవెళ్ల పార్లమెంట్ యువతకు కెవిఆర్ కుటుంబం అండగా ఉంటుంది – కొండా సంగీతా రెడ్డి



యువ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొన్న సంగీతా రెడ్డి.

చేవెళ్ల ప్రాంత యువతకు కొండా కుటుంబం ప్రతి నిత్యం అండగా ఉంటుందని కొండా సంగీతా రెడ్డి తెలిపారు.సోమవారం ఆమె వికారాబాద్ జిల్లా కేంద్రంలోని కొండా బాలకృష్ణారెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన భారతీయ జనతా యువ మోర్చా సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... చేవెళ్ల ప్రాంతంలోని యువతీ యువకుల అభివృద్ధి కోసం కొండా విశ్వేశ్వర్ రెడ్డి ప్రతి నిత్యం అండగా నిలుస్తారని భరోసా ఇచ్చారు. చేవెళ్ల పార్లమెంట్ అభివృద్ధి కోసం కొండా విశ్వేశ్వర్ రెడ్డి ని గెలిపించాలని ఆమె పిలుపునిచ్చారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న నరేంద్రమోడీని మరోసారి ప్రధానమంత్రి చేయడం కోసం కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు అనివార్యమన్నారు. మోడీ చేసిన అభివృద్ధి దేశ ప్రజలందరికీ తెలుసని అందుకనే ఆయనను మరోసారి ప్రధానమంత్రిని చేసేందుకు యావత్ భారతదేశం ఎదురు చూస్తోందని ఆమె తెలిపారు. లక్షలాది కోట్ల రూపాయల పెట్టుబడులు తెచ్చి మోడీ దేశాన్ని అభివృద్ధి చేశారని ఆమె గుర్తు చేశారు. చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి కుతంత్రాలతో కొండా విశ్వేశ్వర్ రెడ్డిపై పై చేయి సాధించాలని కుట్రలు చేస్తున్నారని ఆమె ఆరోపించారు. రంజిత్ రెడ్డి కుట్రలను చేవెళ్ల యువకులంతా సమర్థవంతంగా తిప్పి కొట్టాలని ఆమె పిలుపునిచ్చారు. మైనార్టీలను అడ్డు పెట్టుకొని రంజిత్ రెడ్డి గెలవాలని చూస్తున్నాం ని ఈ విషయాన్ని మైనార్టీలంతా గుర్తించి కొండా విశ్వేశ్వర్ రెడ్డికి మద్దతు పలకాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి కొండా విశ్వజిత్ రెడ్డి,బీజేపీ జిల్లా అధ్యక్షుడు కె.మాధవ రెడ్డి,బీజేపీ యువ నాయకుడు వడ్ల నందు,బీజెవైఎం జిల్లా అధ్యక్షుడు సాయి చరణ్ రెడ్డి, వికారాబాద్ జిల్లాకు చెందిన బిజెపి నాయకులు కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో బిజెవైఎం సభ్యులు పాల్గొన్నారు.



మహిళలతో సమావేశమైన కొండా సంగీత రెడ్డి.

కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డిని

# భారీ మెజారిటీతో గెలిపించాలి

- మండల కాంగ్రెస్ నేతలు



ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నేతలు.

నవాబుపేట,మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 29) :పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డా.గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని జిల్లా బిబ్లాక్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి, కొండల్ యాదవ్ తెలిపారు.సోమవారం వారు మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లి, నాగిరెడ్డి పల్లి, కేశవ్ పల్లి తండా, కేశవ్ పల్లి, మూలమాడ గ్రామాలలో గడప గడపకు తిరిగి చేవెళ్ల ఎంపి అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీలు ప్రజలకు వివరిస్తూ కోరారు.భవిష్యత్తులో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అధికారం చేపడితే ప్రజలు, దేశం అభివృద్ధి చెందుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు శివప్రసాద్, ఎంపిటిసి ఇక్బాల్, బందయ్య గౌడ్ యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు ప్రభావతి, మంజుల, కాంగ్రెస్ పార్టీ వివిధ శాఖల నాయకులు మాజీ సర్పంచ్‌లు,ఎంపిటిసిలు నర్సింలు, శేఖర్,రామకృష్ణ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గట్టుపల్లి రాజు చేసిన ఆరోపణలు వాస్తవం కాదు

- ఈ కేసు న్యాయపరంగా కొనసాగుతుంది
- జిల్లా ఎస్పి ఎన్. కోటిరెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 29)ః ధారూర్ మండలానికి చెందిన హరిదాసు పల్లి గ్రామానినికి చెందిన గట్టుపల్లి రాజు అనే యువకుడు తండ్రి మరణించిన కేసు దర్యాప్తు దశలో ఉందని తను చేసిన ఆరోపణలో ఎలాంటి నిజం లేదని జిల్లా ఎస్పి ఎన్. కోటిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం వికారాబాద్ ఎస్పి కార్యాలయం ముందు తనపైన పెట్రోల్ పోసుకొని బెదిరించి చేసిన ఆరోపణలు వాస్తవం కాదన్నారు. ఇంకా నిందితులను ఎందుకు ఆరెస్ట్ చేయడం లేదని పోలీస్‌లపై మండిపడుతున్నాడని ఈ కేసు యొక్క దర్యాప్తు పూర్తిగా న్యాయపరంగా, నిష్పక్షపాతంగా కొనసాగుతుందన్నారు. పిర్యాదుదారులు ఎలాంటి అపోహలకు నమ్మవద్దన్నారు. పోలీస్ అధికారులపైన నిరాధరమైన ఆరోపణలు చేయడం సరికాదని ఎవరైనా పోలీస్ అధికారులకు ఇబ్బందులకు గురిచేరిన, విధులకు ఆటంకం కల్గించిన వారిపైన చట్టప్రకారం కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# రేపటి నుండి వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు

- జిల్లా యువజన క్రీడల అధికారి కే. హనుమంతరావు



వికారాబాద్ జిల్లాప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 29)ః మే నెల 1 నుండి 31 వరకు వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహించనున్నట్లు జిల్లా యువజన క్రీడల అధికారి కే. హనుమంతరావు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో 10 శిక్షణ శిబిరాలు, పట్టణ ప్రాంతాలలో 5 శిక్షణ శిబిరాలు వేసవి క్రీడా శిక్షణ శిబిరాల కేటాయించినట్లు ఆయన తెలిపారు.వైస్ చైర్మెన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ, హైదరాబాద్ ఆదేశాల మేరకు మరియు జిల్లా కలెక్టర్ – చైర్ పర్సన్, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ వారి అనుమతితో క్రీడా శిక్షణలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోవేసవి శిక్షణ శిభిరాలలో కోచింగ్ నిర్వాహకులకు రూ. 4000గౌరవ వేతనం తో పాటు స్పోర్ట్స్ మెటీరియల్ ని, క్యాంప్స్ ముగిసిన తరువాత సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. పట్టణ ప్రాంతాలలో సీనియర్ ప్లేయర్ లేదా కోచ్ యొక్క సహకారంతో పే అండ్ ప్లే పద్ధతిలో నిర్వహించబడుతుందని ఆయన అన్నారు. శిక్షణ శిభిరాలను అండర్ -14, బాల, బాలికలు ఉపయోగించుకునే విధంగా తల్లిదండ్రులు పిల్లలను ప్రోత్సహించాలని ఆయన కోరారు. ఇతర సమాచారం నిమిత్తం 9676638201 సంప్రదించవలసినదిగా ఆయన పేర్కొన్నారు.

# నీళ్ల చెరువులోకి మురికి నీరు

- కనుమరుగవుతున్న ఏళ్ల నాటి నీళ్ల చెరువు
- అపర్ణ పరిశ్రమ నిర్మాణరంగ కార్మికులతోనే కాలుష్యం
- పట్టించుకోని ఇరిగేషన్ శాఖ అధికారులు

మేడ్చల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 29) :మురికి నీరు వచ్చి చేరడంతో గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని నీళ్ల చెరువు కంపుకొడుతుంది. ఈ చెరువులోకి మురికి నీటిని వదలడం వల్ల తీవ్ర దుర్గంధం వెదజల్లుతుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను పరిష్కరించే నాధుడే లేకపోవడంతో ప్రజలు దుర్వాసనతో నానాఅవస్థలు పడుతున్నారు.

**బికనుమరుగవుతున్న ఏళ్ల నాటి నీళ్ల చెరువు :**

మండలంలోని గుండ్లపోచంపల్లి గ్రామానికి మొత్తం 6 చెరువులు ఉండగా ఇందులో నీళ్ల చెరువు ప్రధానమైనది. ఈ చెరువు సుమారు 5.32 ఎకరాల విస్తీర్ణంలో కలిగి ఉన్న ఈ చెరువుకు కొన్ని సంవత్సరాల చరిత్ర కలిగి ఉంది. గతంలో ఈ చెరువులో చాకలి వాళ్లు బట్టలు ఉతుక్కొని, మత్స్యకారులు చేపలను పెంచి వాటిని పట్టుకుని అమ్మి జీవిస్తుండేవారు. పశువులు సైతం ఈ నీటినే సేవించేవని, వినాయక చవితి తొమ్మిది రోజులు ముగిసిన అనంతరం బొజ్జ గణపయ్యలను ఈ చెరువులోనే నిమజ్జనం చేసేవారని ఆ గ్రామ ప్రజలు తెలిపారు. ఇంత చరిత్ర కలిగిన ఈ చెరువును నేటి పాలకులు మురికి కూపంగా తయారు చేశారు.

**అపర్ణ పరిశ్రమ నిర్మాణరంగ కార్మికులతోనే కాలుష్యం :**

నీళ్ల చెరువు సమీపంలో నివసిస్తున్న ఓ ప్రైవేట్ నిర్మాణ రంగ సంస్థల కార్మికులతోనే చెరువు కాలుష్యమవుతుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రైవేట్ నిర్మాణ సంస్థలలో పనిచేసే కార్మికుల కోసం చెరువు సమీపంలోనే రేకులతో నివాస స్థలాలను ఏర్పాటు చేశారు. ఇందులో వందలాది మంది కార్మికులు ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చి భార్య పిల్లలతో కార్మికులు నివసిస్తున్నారు. ఈ నివాసాల నుంచి వచ్చే మురికి నీటిని నీళ్ల చెరువులో కలపడం వల్ల చెరువు అంత కలుషితమయితుందని స్థానికులు వాపోతున్నారు. చెరువులో తెల్లగా ఉండాల్సిన నీరు పూర్తిగా నల్లగా





మారిపోతుందని, దీంతోపాటు దుర్గంధం వస్తుందని స్థానికులు వాపోతున్నారు. ఈ నీటిలో పెరుగుతున్న చేపలు కూడా మృత్యువాత పడుతున్నాయని దీని వలన మత్స్యకారులు జీవనోపాధి కోల్పోతున్నారని గుండ్లపోచంపల్లి గ్రామ పలువురు నాయకులు ఆరోపించడంతో ఇప్పటికైనా ఇరిగేషన్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుంచి విశేష స్పందన

## -రంజిత్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలవడం ఖాయం -కాంగ్రెస్ నాయకులు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 29) ఃరానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుస్తారని చేవెళ్ల, ముడిమ్యాల సహకార సంఘం చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, జడ్పీటీసీ మాలతీకృష్ణారెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు ఆగిరెడ్డి అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి తరపున కమ్మెట, ఊరెళ్ల, మొండివాగు గ్రామాల్లో ప్రచారం నిర్వహించి చేతి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రంలో, దేశంలో సంక్షేమాభివృద్ధి సాధ్యమన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రచారంలో మంచి స్పందన వస్తుందన్నారు. స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తామని ప్రజలు చెప్పుతున్నారని చెప్పారు. ఈఎన్నికల్లో చేవెళ్ల ఎంపీగా రంజిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచులు పడాల ప్రభాకర్, ఎండీ జహంగీర్, మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, ఎంపీటీసీ గుండాల రాములు, మండల ఓబీసీసెల్ అధ్యక్షులు సూర్యపేట శ్రీనివాస్‌గౌడ్, మండల యూత్ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచులు టేకులపల్లి శ్రీనివాస్, గంగి యాదయ్య, నాయకులు కుంచం కుమార్, వనం లక్ష్మికాంత్‌రెడ్డి, పెంటయ్యగౌడ్, కొత్తకాపు నర్సింహ్మారెడ్డి, మర్పల్లి కృష్ణారెడ్డి, మద్దెల జంగయ్య, బురాన్ సురేష్ ఉన్నారు.



## రాష్ట్ర, దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటేనే అభివృద్ధి సాధ్యం : జడ్పీటిసి బొక్క జంగారెడ్డి





కందుకూరు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 29) రాష్ట్ర, దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని జడ్పీటిసి బొక్క జంగారెడ్డి తెలిపారు. చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి గేలేపే లక్ష్యం గా మహేశ్వరం నియోజకవర్గం గుమ్మడా వెల్లి గ్రామంలో జడ్పీటీసీ జంగారెడ్డి ఆధ్వర్యంలో ఇంటిటీ ప్రచారం నిర్వహించారు. గుమ్మడ వెల్లి గ్రామ శాఖ అధ్యక్షులు పల్స శ్రీనివాస్ గౌడ్ మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోరుప్రోలు రాణా ప్రతాప్ రెడ్డి,కృష్ణ రాంభూపాల్ రెడ్డి, బాబురావు మాజీ ఉప సర్పంచ్ ఏకుల మహేందర్, సీనియర్ నాయకులు గణేష్ నాయక్ లతో గడపగడ కు వెల్లి చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. జంగారెడ్డి మాట్లాడుతూ..తెలంగాణ ప్రజలారా ఒక నిమిషం ఆలోచించి ఓటే యాలని గల్లీలో ఉన్న పార్టీ, రేపు ఢిల్లీలో ఉంటేనే మనరాష్ట్ర నిధులు మనకు వస్తాయని భవిష్యత్తు మార్చుకోవడానికి ఇదే చివరి అవకాశం అని తెలిపారు. అప్పుల కుప్పల మారిన మన తెలంగాణను రుణ విముక్తి చేయాలంటే కేంద్రములో కూడా కాంగ్రెస్ పార్టీయే ఉండాలన్నారు. మన తెలంగాణ రథసారది రేవంతన్నకు తెలంగాణ లో అన్నీ పార్లమెంట్ స్థానాలను గెలిపించి అండగా నిలిచి ఢిల్లీ లో కూడా మన గళం వినిపించేటట్టు చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు డిల్లి శ్రీధర్ ముదిరాజ్, వట్నాల ఈశ్వర్ గౌడ్,ఈర్లపల్లి శ్రీకాంత్ రెడ్డి,కళ్లెం సదానంద్ గౌడ్,కంబాలపల్లి విష్ణు వర్ధన్ రెడ్డి,బండ వేణు గోపాల్, బండ రాజు, జపాలా బాలరామ్, పల్స అరవింద్, తల్ల నవీన్ పల్స వెంకటేష్,కామటి రాకేష్, తల్లా ప్రేమ్,పల్స శ్రవణ్,ఉండేలా కిరణ్, మాస్కు సత్తయ్య, కాట్రోత్ రాంలాల్, నర్సింహా, ఉండేలా పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

★ కందుకూరు మండలంలోని బాచుపల్లి గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపాదించిన చేవెళ్ల అభ్యర్థి పార్లమెంట్ నియోజకవర్గంఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి గెలుపు కోసం గడపగడప ప్రచారానికి కందుకూరు మండల్ మాజీ అధ్యక్షులు కృష్ణ నాయక్ ఆధ్వర్యంలో బాచుపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు చెవులపల్లి కృష్ణ అధ్యక్షతన గ్రంధాలయ మాజీ చైర్మన్ కపాటి పాండురంగ రెడ్డి, బొక్క భూపాల్ రెడ్డి, కత్తుల వెంకటేష్, బుక్క పాండురంగ రెడ్డి, సిద్దిశ్వర్ గౌడ్, భూత్ అధ్యక్షులు కొంతం యుగేందర్ రెడ్డి సమక్షంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సభావత్ కృష్ణ నాయక్ మాట్లాడుతూ.. ఈ చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలవడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉండి కూడా ఇచ్చిన ఏ ఒక్క హామీ ని నెరవేర్చని బిజేపి, పార్టీ ఏ మొహం పెట్టుకొని ప్రజలను ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ కి డిపాజిట్ కూడా రాదని ఈ సందర్భంగా గుర్తు చేసారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డికి చేతి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మద్దెల శ్రీశైలం, యాలాల రాఘవేందర్, కత్తుల శ్రీశైలం, ఇటమోని శంకరయ్య యాదవ్, బాల మల్లేష్ యాదవ్, ఎండి. జంగీర్,డి. ఈశ్వర్, పి.మహేందర్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ వీడిన వారు మళ్లీ సొంత గూటికి వస్తున్నారు : మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 29): గతంలో కాంగ్రెస్ పార్టీని వీడి వెల్లినవారు ఇప్పుడు పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి సొంతగూటికి చేరుకుంటున్నారని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అల్మాస్గూడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నాడు కార్పొరేషన్ అల్మాస్గూడలో చప్పిడి అడవి రెడ్డి గార్డెన్ లో చేవెళ్ల పార్లమెంట్ భూత్ స్థాయి యూత్ కాంగ్రెస్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి హాజరయ్యారు. సమావేశంలో అధ్యక్షతను యూత్ అధ్యక్షుడు రాఘవేందర్ రెడ్డి వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీలను అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే అమలు చేసి చూపిందని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పథకాలు సిద్ధం చేస్తున్నాడని అన్నారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న కార్తీక్ బడంగ్పేట్ మేయర్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, స్టేట్ యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ గణేష్, స్టేట్ యువజన కాంగ్రెస్ సెక్రటరీ రామకృష్ణారెడ్డి, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రవికాంత్ గౌడ్, చేవెళ్ల ఇన్చార్జి యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కృష్ణంరాజు, లోక్ సభ ఇన్చార్జి యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ జిషన్ భాయ్, బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సుభాన్ యాదవ్, సామా వరుణ్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యువజన నాయకులు కార్యకర్తలు అభిమానులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## బాలాపూర్‌లో శ్రీరాములు గడపగడప ప్రచారం

### కొండా విశ్వేశ్వర్ రెడ్డికి భారీ మెజార్టీ ఖాయం



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 29): చేవెళ్ల భారతీయ జనతా పార్టీ పార్లమెంటరీ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి భారీ మెజార్టీ ఖాయమని అందెల శ్రీరాములు అన్నారు.మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ లో సోమవారం కార్పొరేషన్ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారంలో ముఖ్యఅతిథిగా అందెల శ్రీరాములు యాదవ్ తోపాటు పలువురు నేతలు కలిసి కొనసాగించారు. బడంగ్పేట్ కార్పొరేషన్ బాలాపూర్ లో చెరుకుపల్లి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో అందెల శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ.....భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కాలనీవాసులను కోరారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ నాయకులు పోరెడ్డి శ్రీనివాసరెడ్డి, నవారు శ్రీనివాసరెడ్డి, కొంతం ప్రకాష్ రెడ్డి, లక్ష్మారెడ్డి, గడ్డం వెంకటేష్, గుండె నాగార్జున బాబు, బంధ్యాల శంకర్ రెడ్డి, రావుల మల్లేష్, సంపత్ రెడ్డి, గణేష్ సహా పలువురు బిజెపి బిజెపి నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కాసాని గెలుపు ఖాయం



కందుకూరు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 29): బీఆర్ఎస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు ఖాయమని మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ సురసాని సురేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు జయేందర్ ముదిరాజ్ లు అన్నారు. సోమవారం మండలంలోని దెబ్బడగూడలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మాట్లాడుతూ... దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపిన కేసీఆర్ కాసాని గెలుపును కానుకగా ఇద్దామన్నారు.పేదల కష్టాలు తీర్చి గొప్ప నాయకుడని, సీఎంగా ఇవ్వని హామీలను సైతం నెరవేర్చారన్నారు. ఏడాదికి రూ.10వేలు రైతు బంధు, రైతుబీమా వంటి పథకాలను అన్నదాతలకు అండగా నిలిచారన్నారు. కాంగ్రెస్ 6 గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేసిందన్నారు. 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి.. ఇప్పటివరకు ఒక్క హామీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు. బీఆర్ఎస్ పార్టీ కోట్ల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్‌ను అందజేశమన్నారు.అధికారంలోకి రాగనే రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ఇంతవరకు ఎందుకు అమలు చేయలేదన్నారు. కనీసం సరిపడా సాగు, తాగు నీరు ఇద్దామన్న సోయి కూడా రేవంత్ సర్కార్ లేదన్నారు. అమలుగాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వం చాలంటే చేవెళ్ల ఎంపీగా కాసాని జ్ఞానేశ్వర్ గెలిపించుకోలన్నారు.ఎమ్మెల్సీగా, జిల్లా పరిషత్ చైర్మన్‌గా ఆయనకు ఎంతో అనుభవమున్నదని, అత్యధిక మెజారిటీ అదించి ప్రగతిని పలుకుదామని అన్నారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ దేవ రశెట్టి చంద్రశేఖర్, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు లక్ష్మీనరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ లు గణేష్, జంగయ్య, ఎంపిటిసిలు సురేష్, రాజశేఖర్ రెడ్డి, నాయకులు మేఘనాథ్ రెడ్డి, పొట్టి ఆనంద్, దేవేందర్, కొండల్ రెడ్డి, దేశం కృష్ణారెడ్డి, బర్కం వెంకటేష్, కార్తీక్,గుయ్యని సామయ్య, జైపాల్, రాఘవేందర్‌గ్రామస్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ జోరుగా ప్రచారం



మణికొండ, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 29)ః పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ మణికొండ మున్సిపల్‌లోని అల్కాపూర్ టౌన్‌షిప్ ఎంజి. పార్కులో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టీటిడి బోర్డు సభ్యురాలు సీత, మున్సిపల్ అధ్యక్షులు జితేందర్, సినియర్ కాంగ్రెస్ నాయకుడు కస్తూరి యాదయ్య, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని కాంగ్రెస్ కి ఓటు వేసి గెలిపించాలని కొరారు.

# చేవెళ్ల అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించండి

- పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన సమావేశం
- మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 28)ః బీసీ ఐక్య వేదికను ఏర్పాటు చేసి అందరిని ఒక్కతాటికి తీసుకువచ్చి, వారి ఐక్యతకు పాటుపడ్డ చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ని భారీ మెజారిటీతో గెలిపించాలనిమాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, పార్లమెంట్ ఎన్నికల ఇన్చార్జి రాంచందర్ రావు అన్నారు. సోమవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని పివిఆర్ గార్డెన్ లో ఉమ్మడి కుల్కచర్ల మండల బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నేడు రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారం కోల్పోతే ప్రస్తుత ఎంపీ కష్టకాలంలో పార్టీని వదిలి వెళ్లాడన్నారు. నాడు ఈ ప్రాంత ప్రజలకు తెలియని రంజిత్ రెడ్డిని కేసీఆర్ చెప్పారని ఎంపీగా గెలిపించుకున్నామని, రెండు సార్లు బీఆర్ఎస్ కారు గుర్తుతో గెలిచిన వారు ఇప్పుడు మనకు ప్రత్యర్థులుగా పోటీ చేస్తున్నారన్నారని చెప్పారు. బీజేపీ,కాంగ్రెస్ పార్టీలు అసత్య వాగ్దానాలు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నాయన్నారు.ఇరు పార్టీలు గ్యారంటీలతో సాధ్యం కాని హామీలు ఇస్తున్నాయన్నారు. జ్ఞానేశ్వర్ కు ఓటు వేసి ఎంపీగా గెలిపించి సేవ చేసే అవకాశం కల్పించాలని కోరారు. గత ఎంతో కాలంగా ఈ ప్రాంత ప్రజలతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయన్నాని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రాందాస్ నాయక్, చౌడపూర్ మండల అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు, జిల్లా యువ నాయకులు కొప్పుల అనిల్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గజ్జి లక్ష్మణ్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు శంకర్ నాయక్, మండల నాయకులు రాజప్ప, మొగులయ్య, సారా శ్రీనివాస్, మలే కృష్ణయ్య గౌడ్, మేఘ్యా నాయక్, నర్సింలు, గుండుమల్ల నర్సింహులు, పాండురంగయ్య, వివిధ గ్రామాల పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# సుల్తాన్పూర్ గ్రామంలో రంజిత్ రెడ్డి తనయుడు సిద్ధార్థ రెడ్డి ఎన్నికల ప్రచారం



ఎన్నికల ప్రచారం చేస్తున్న సిద్దార్థ రెడ్డి.

బంట్వారం, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 29)ః చేవెళ్ల ఎంపీ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి గెలుపు కోసం రంజిత్ రెడ్డి తనయుడు సిద్ధార్థ రెడ్డి సోమవారం బంటారం మండల పరిధిలోని సుల్తాన్పూర్ గ్రామంలో గడపగడపకు తిరుగుతూ ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓటు వేసి రంజిత్ రెడ్డి నీ భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సందర్భంగా సిద్ధార్థ రెడ్డి మాట్లాడుతూ.. ఎవరికి ఏ ఇబ్బందులు ఎదురైనా నేనున్నాను అంటూ భరోసానిచ్చే నాయకుడు రంజిత్ రెడ్డి అని మా నాన్నను మీ ఓటుతో దీవించి పార్లమెంటుకి పంపిస్తే మీ కొరకు పార్లమెంట్లో మీ గొంతుకై ప్రజలకు అండగా ఉంటాడని మా లక్ష్యం ప్రజాసేవే పరమార్ధంగా ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటామని తెలిపారు. అతి త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకిచ్చిన 6 గ్యారంటీల హామీని అమలు పరుస్తాడని అన్నారు.చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని అన్ని ప్రాంతాలు అభివృద్ధి చేయడానికి ఎప్పుడు కృషి చేస్తాడని అన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోచారం వెంకటేశం, గిరిధర్, నాగేందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ బర్కత్ పల్లి నరసింహులు, నాయకులు పురుషోత్తం రెడ్డి, నరసింహారెడ్డి, ఎల్లయ్య, యాదగిరి,యూత్ కాంగ్రెస్ నాయకులు హరీశ్వర్ రెడ్డి, అజీమ్, గౌస్, సుదర్శన్,సులేమాన్, యాకూబ్, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన కమిటీలతో బిఆర్ఎస్‌లో జోష్

- పీర్జాదిగూడ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, నగర టిఆర్ఎస్ అధ్యక్షుడు బండారి రవీందర్ వెల్లడి



మేడిపల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 29)ః బీఆర్ఎస్ పార్టీ నూతన సమన్వయ కమిటీలతో ఎన్నికలో భాగంగా నగర మైనారిటీ కమిటీ, మైనారిటీ యువజన కమిటీలను ఎన్నుకున్నారు. మేడిపల్లిలోని పార్టీ కార్యాలయంలో సోమవారం నగర మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, పార్టీ అధ్యక్షుడు బండారి రవీందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మైనారిటీ కమిటీ అధ్యక్షునిగా షేక్ జిలానీ, కార్యనిర్వాహక అధ్యక్షునిగా షేక్ సుభాన్, ఉపాధ్యక్షులుగా మహ్మద్ అజీముద్దీన్, చి మహ్మద్ కైసర్, ప్రధాన కార్యదర్శిగా మహ్మద్ జాకీర్, సంయుక్త కార్యదర్శిగా సయ్యద్ ఉమర్ అలీషా, కార్యనిర్వాహక కార్యదర్శిగా మహ్మద్ అక్రముద్దీన్, కోశాధికారిగా మహ్మద్ నయీంలు ఎన్నికయ్యారు. అదే విదంగా యువజన విభాగంలో అధ్యక్షునిగా మహ్మద్ వసీం, కార్యనిర్వాహక అధ్యక్షునిగా మహ్మద్ నజీర్, ఉపాధ్యక్షులుగా షేక్ జమాల్, షేక్ మునావర్, మహ్మద్ వజాహత్, ప్రధాన కార్యదర్శిగా మహ్మద్ నయీం, సంయుక్త కార్యదర్శిగా సయ్యద్ షఫీ, కార్యనిర్వాహక కార్యదర్శిగా షేక్ మునీర్. కోశాధికారిగా మహ్మద్ మన్సూర్లను ఎన్నుకున్నారు. నూతన కమిటీలను ఉద్దేశించి మేయర్ వెంకట్ రెడ్డి, పార్టీ అధ్యక్షుడు రవీందర్లు మాట్లాడుతూ రాష్ట్ర మాజీ సీఎం. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నేతృత్వంలో ముస్లింల అభ్యున్నతికి, సంక్షేమానికి ఎన్నో పథకాలు అమలు చేశారని తెలిపారు. పేద, మధ్య తరగతి వర్గాల ఆడబిడ్డల వివాహాలకు షాదీ ముభాకర్ పథకాన్ని ప్రవేశపెట్టి ఆదుకున్నారన్నారు. ఇమామ్లు, మౌజన్లకు గౌరవ వేతనం అందించడం, మైనారిటీ పాఠశాలలు, సబ్సిడీ రుణాలతో పాటు రంజాన్ తోఫా ఇచ్చిన ఘనత బీఆర్ఎస్ పార్టీకే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ సర్కార్ అధికారం చేపట్టిన మొదటి రంజాన్లోనే తోఫాకు మొండి చెయ్యి చూపడంతోనే ఆ పార్టీ ముస్లింలకు ఎంతటి గౌరవం ఇచ్చిందో స్పష్టమవుతోందని విమర్శించారు. ముస్లీం వర్గాల సంక్షేమం, అభివృద్ధికి పాటుపడేది కేవలం బీఆర్ఎస్ పార్టీయేనని తేల్చిచెప్పారు. లోక్సభ ఎన్నికల్లో మల్కాజిగిరి నుంచి పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డిని గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైన ఉందని అన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ కొల్తూరి మహేష్, నాయకులు రఘుపతి రెడ్డి, జావీద్ఖాన్, మనోరంజన్ రెడ్డి, పలువురు ముస్లీం నాయకులు, యువకులు పాల్గొన్నారు.

**మొదటి డివిజన్ మహిళ కమిటీ అధ్యక్షురాలిగా పల్లవి**

పార్టీ పీర్జాదిగూడ నగర మహిళ విభాగం అధ్యక్షురాలు నిర్మల ఆధ్వర్యంలో జరిగిన మరో సమావేశంలో మొదటి డివిజన్ మహిళ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా పల్లవి, ఉపాధ్యక్షులుగా శిరీష, మల్లిక, ప్రధాన కార్యదర్శిగా సరస్వతి, సహాయ కార్యదర్శులుగా నర్సమ్మ, లత, కోశాధికారిగా పారిజాత, సలహాదారులుగా పుష్ప, వాణిశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# మంబాపూర్‌లో సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త అనారోగ్యంతో మృతి

- పరామర్శించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



పెద్దెముల్, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 29)ః పెద్దేముల్ మండల పరిధిలోని మంబాపూర్ గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ కార్య కర్త సిరగల్ల నర్సింలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ... నిన్న హైదరాబాదులోని ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. ఈ విషయం తెలుసుకున్న తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి మంబాపూర్‌లో మృతుని పరమశించి మృతుని కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెనుక పెద్దేముల్ జడ్పిటిసి దారాసింగ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాయిని నారాయణరెడ్డి, సాయిని శ్రీనివాస్ రెడ్డి, ఎండి మెఫుస్, కార్యకర్తలు, గ్రామస్తులు , తదితరులు ఉన్నారు.

# ప్రజల్లో హైలెట్‌గా నిలుస్తున్న తాజా మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి

- ప్రజల్లో మరింత క్రేజ్ పెంచుకుంటున్న పైలెట్
- ప్రజల్లో వస్తున్న స్పందనతో ఖుషి ఖుషిలో పైలెట్
- పార్టీ నుండి ఉడుములు పోవడంతో జోష్‌లో పార్టీ శ్రేణులు

తాండూరు మేజర్ న్యూస్ (ఏప్రిల్ 29)ః వికారాబాద్ జిల్లా తాండూరు తాజా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ప్రజల్లో మళ్లీ హైలెట్ గా నిలుస్తున్నారు. గత శాసన సభ ఎన్నికల్లో కొందరి నమ్మక ద్రోహం తో స్వల్ప ఓట్లతో ఓటమి చెందిన పైలెట్ కొన్ని రోజులు కొద్దిగా దూరంగా ఉన్నారు. తాండూరు ప్రాంతాన్ని అభివృద్ధి బాటలో తీసుకెళ్లిన మీరు దూరంగా ఉండడం సబబు కాదని పార్టీ శ్రేణులు నుండి వత్తిళ్లు రావడం.. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కుడా పైలెట్ తన దైన శైలిలో ముందుకు సాగుతున్నారు. కొన్ని రోజుల నుండి తరచుగా పార్టీ నేతలతో ముచ్చటిస్తూ రెండు రోజుల క్రితం తాండూరు టౌన్ లో సెగ్మెంట్ స్థాయి బిఆర్ ఎస్ పార్టీ నేతలు భూత్ కమిటీ ల వారితో ఆత్మీయ సమ్మేళనం ప్రోగ్రామ్ ఏర్పాటు చేశారు. ఈ ప్రోగ్రాంలో పార్టీ శ్రేణులకు ధైర్యం కల్పిస్తూ అందరికీ అండగా ఉంటానని తేల్చి చెప్పారు. పైలెట్ రోహిత్ రెడ్డి ఇచ్చిన ధైర్యంతొ నేతలు కార్యకర్తలు ఖుషి ఖుషి తో కేరింతలు కొట్టారు వెను వెంటనే సోమవారం నాడు బషీరాబాద్ మండలంలో ఎన్నికల ప్రచారానికి దిగి ఉదయం నుండి సాయంత్రం వరకు పదుల సంఖ్యలో గ్రామాల్లో తిరుగుతూ ఎక్కడ ప్రచారాన్ని ధూమ్ ధంగా నిర్వహించారు ప్రతి గ్రామంలో కుడా ప్రజలు తండోప తండాలుగా తరలి వచ్చారు పైలెట్‌కు స్వాగతం పలుకుతూ కేరింతలతో హోరెత్తించారు. అన్నీ గ్రామాల్లో ప్రోగ్రామ్స్ సక్సెస్ కావడంతో పైలెట్ కూడా ఖుషి ఖుషి గా ఉన్నారు. గత శాసన



సభ ఎన్నికల్లో దగ్గర దగ్గరనే ఉంటూమోసం చేసిన కొందరు ఉడుములునల్ల పిల్లులు కాంగ్రెస్ పార్టీ లోకి పోవడం తో తమ పార్టీ కి పట్టిన శని విరగడ ఐనది అని చాలా మంది నేతలు పైలెట్‌కు చెప్పుక రావడం కొసమెరుపు ఎది ఏమైనా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి సాధించిన అభివృద్ధి, అందరితో కలసి మెలసి పోయే గుణం ఉండడంతోరోహిత్ రెడ్డి ఎక్కడ చూసినా హైలెట్‌గా నిలుస్తున్నారు.



# దుప్‌చర్లలో ఉచిత వైద్య శిబిరం



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు కన్నోజు వెంకటేశ్వర్లు

కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 29):
కొడంగల్ నియోజకవర్గంలోని బొంరాస్‌పేట్ మండలం దుప్‌చర్ల గ్రామంలో శ్రీ గీత జ్ఞాన గురుభక్త మండలి సభ్యులు శ్రీశ్రీశ్రీ సద్గురు రామ బ్రహ్మానంద స్వామి వారి ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరానికి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై వైద్య పరీక్షలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో కొడంగల్ గాయత్రి నర్సింగ్ హోమ్ వైద్యులు డాక్టర్ కన్నోజు వెంకటేశ్వర్లు, ఎల్వీ ప్రసాద్ ఆసుపత్రి కంటి వైద్యులు, సిబ్బంది పద్మ, లత, హైమావతి, ఆశా వర్కర్‌లు పాల్గొన్నారు.

# ఇంటి స్థలం ఆక్రమించి సీసీ రోడ్డు నిర్మాణం ఆపై పొలానికి అడ్డంగా కడీల నిర్మాణం

## లబోదిబో మంటున్న బాధితుడు చెలరేగుతున్న రియల్టర్లు న్యాయం చేయాలని అధికారులను కోరుతున్న బాధితుడు





తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 29) : మండలంలో కొంత మంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు విచ్చలవిడిగా భూములు కొనుగోలు చేసి ఆపై చుట్టు పక్కల రైతులకు అనేక ఇబ్బందులకు గురి చేస్తున్న సంఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. తలకొండపల్లి మండల పరిధిలోని జూలపల్లి గ్రామంలో పట్టాదారుని ఇంటి స్థలాన్ని ఆక్రమించి అందులో సిసి రోడ్డు నిర్మించి ఆ తర్వాత అతని పొలంలోకి వెళ్లే దారిని సైతం మూసివేసిన సంఘటన వెలుగులోకి వచ్చింది. బాధితుని వివరాల ప్రకారం తలకొండపల్లి మండలం జూలపల్లి గ్రామానికి చెందిన దోస్వాడ వాసుదేవ్ అనే రైతు గ్రామ సమీపంలో తన పొలం ఉండడంతో రహదారి కోసం కొంత పొలాన్ని రోడ్డుగా వాడుకుంటున్నాడు. సర్వేనెంబర్ 58లో తనకు కొంత భూమి ఉండడంతో ఇదే సర్వే నెంబర్లులో తన చెల్లెలు గాడిల అంజమ్మకు 2010 సంవత్సరంలో 0.25 గుంటల భూమిని చెల్లెలికి ఇచ్చాడు. వారసత్వంగా వచ్చిన భూమిలో తన చెల్లెలి కోసం ఇచ్చిన పొలం నుంచి అతని పొలంలోకి వెళ్లేందుకు రోడ్డు కోసం వాడుకుంటున్నాడు. ఇటీవల ఇదే గ్రామానికి చెందిన కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు కలిసి తన చెల్లెలు దగ్గర ఉన్న పొలాన్ని కొనుగోలు చేసి నాకు రోడ్డు లేదంటూ ఉన్న రోడ్డును పూర్తి చేసి కడీలు వేశారు. నా పేరున గల ప్లాట్‌లో సీసీ రోడ్డు నిర్మాణం చేసి నా పొలంలోకి వెళ్ళనీయకుండా నానా ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. మా చెల్లెలు అగు గాడిల అంజమ్మకు పొలం ఇచ్చే సమయంలో రోడ్డు కోసం ఆమెతోపాటు వాళ్ళ వారసులు మొత్తం ఒప్పుకున్న అంగీకార పత్రం ఉన్నప్పటికీ అవేవి పట్టించుకోకుండా నా పొలంలోకి వెళ్లే రహదారిని మూసివేసినట్లు ఆయన తెలిపారు.



ఇప్పటికైనా అధికారులు స్పందించి నా దగ్గర ఉన్న అన్ని కాగితాలను పరిశీలించి నాకు న్యాయం చేయాలని, కొంతమంది నా పొలం సమీపంలో మరికొంత భూమిని కొనుగోలు చేసి ఆ భూమికి దారి లేకపోవడంతో దారి కోసం నన్ను ఇబ్బందులకురి చేస్తున్నట్లు ఆయన తెలియజేశారు. గ్రామానికి చెందిన ఒక వ్యక్తి రియల్ ఎస్టేట్ వ్యాపారులతో కలిసి రాజకీయా కక్షతో నన్ను నా కుటుంబ సభ్యులను మానసిక వేదన గురి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. గ్రామ అవసరాల కోసం వాటర్ ట్యాంకు గ్రామపంచాయతీ నిర్మాణానికి స్థలం ఇచ్చిన నన్ను ఇటీవల భూములకు రెక్కలు రావడంతో ఉన్న రోడ్లను పూడ్చి వేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గత కొన్ని సంవత్సరాలుగా పోతున్న బాటను యధావిధిగా ఉంచి నాకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

# 24గంటల కరెంట్ అందించిన ఘనత కేసీఆర్‌దే



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 29) :24గంటల కరెంట్ అందించిన ఘనత బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కిందని డీసీఎంఎస్ చైర్మెన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ప్రభాకర్, మాజీ ఎంపీపీ మంగలి బాల్‌రాజ్ అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ తరపున సోమవారం మండల పరిధిలోని చన్‌వెల్లి, ఇక్కారెడ్డిగూడ గ్రామాల్లో ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేయాలని వేడుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... 14ఏళ్ల సుదీర్ఘపోరాటంతో సాధించిన తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ దేశంలోనే నెంబర్‌వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దారని తెలిపారు. దేశంలో ఎక్కడలేని విధంగా సంక్షేమాభివృద్ధి పథకాలు అమలు చేశారని చెప్పారు. 24గంటల కరెంట్

## - ప్రజల పక్షాన కొట్లాడే వ్యక్తి కేసీఆర్ -బీఆర్ఎస్ పార్టీ నేతలు



అందించిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. కాంగ్రెస్ పాలనలో కరెంట్ ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. ఆగస్టు 15న రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల పక్షాన కొట్లాడే వ్యక్తి కేసీఆర్ అని, పార్లమెంట్ ఎన్నికల్లో కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, మండల యూత్ అధ్యక్షులు తోట చంద్రశేఖర్, డైరెక్టర్లు మహేష్, వెంకటేశ్, చాకలి కృష్ణ, ఎంపీటీసీ సత్యనారాయణ, నాయకులు మద్దెల చింటూ, రాంప్రసాద్, మాధవ్‌గౌడ్, గణేష్, రాములు, నరేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# తుంటి ఎముక శస్త్ర చికిత్స విజయవంతం : కళాశాల సూపరిండెంట్ రామకృష్ణారెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 29) :పట్నం మహేందర్‌రెడ్డి మెడికల్ కళాశాలలో తుంటి ఎముక శస్త్ర చికిత్స విజయవంతమైందని మెడికల్ కళాశాల సూపరిండెంట్ రామకృష్ణారెడ్డి తెలిపారు. సోమవారం పట్నం మహేందర్‌రెడ్డి కళాశాలలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.... నడవలేని స్థితిలో ఉన్న 120కిలోల మహిళ(50)కు తుంటి ఎముక మార్పిడి చికిత్స చేసినట్లు తెలిపారు. తుంటి ఎముక శస్త్ర చికిత్స కోసం మహిళ ఎన్నో ఆసుపత్రులు తిరిగిందని, గత వారం పట్నం మహేందర్ మెడికల్ కళాశాలలో అడ్మిట్ అయ్యిందన్నారు.వైద్యులు సాయివిక్రాంత్, వంశీవరణ్య, చంద్రశేఖర్లు ఆమెకు తుంటి ఎముక శస్త్ర చికిత్స విజయవంతంగా పూర్తి చేశారని తెలిపారు. 35సంవత్సరాల మహిళకు డా.రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో రొమ్ము ఆపరేషన్ చేశామని, ఆ మహిళ ప్రస్తుతం కోలుకుందని తెలిపారు. అదేవిధంగా స్కిన్ క్యాన్సర్‌తో బాధపడుతున్న వ్యక్తికి వైద్యులు డా.హన్మంత్‌రావు బృందావన్‌లు రొటేషన్ ఫ్లప్ సర్జరీ(ప్లాస్టిక్) చేయడం జరిగిందని తెలిపారు. తక్కువ ఖర్చులతో పట్నం మహేందర్‌రెడ్డి కళాశాలలో అన్ని సర్జరీలు చేయడం జరుగుతుందన్నారు. గత నెల రోజుల్లో 30ప్లాస్టిక్ సర్జరీలు చేశామని వైద్యులు తెలిపారు. ఈసమావేశంలో కళాశాల డీన్ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.



# బీజేపీ గెలుపు ఖాయం : బొక్క నర్సింహ్మారెడ్డి



మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఏప్రిల్29): చేవేళ్ల పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి గెలుపు ఖాయామని రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షుడు బొక్క న్సింహ్మారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సోమవారం తుక్కుగూడ మున్సిపాలిటీ కేంద్రంలో గిరిజన మోర్చ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రధాని మోడీ అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజలకు అందుతున్నాయని అన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త పార్టీ గెలుపుకోసం పనిచేయాలని సూచించారు. బీజేపీ ఓటు వేసి మరోక సారి ప్రధానిగా మోడీ ఎన్నుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు అందెల శ్రీరాములు యాదవ్, ప్రేమెందర్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్‌రెడ్డి, రవి నాయక్,దేశ్యనాయక్, పాల్గొన్నారు.

# మాడ్గులలో ఘనంగా మడేలయ్య, ఈదమ్మ బోనాలు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 29): మాడ్గుల మండల కేంద్రంలో ఆదివారం రాత్రి రజకసంఘం ఆధ్వర్యంలో మడేలయ్య, ఈదమ్మ దేవ తల బోనాల కార్య క్రమాన్ని ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా మడేలయ్య, ఈదమ్మ దేవతల ఆల యాలను పచ్చట తోర ణాలతో అలం కరించారు. సాయంత్రం బ్యాండు వాయిద్యాల మధ్య మం డల కేంద్రం లోని ప్రధాన వీధుల గుండా ఊరే గింపుగా ఆల యాలకు చేరుకుని నైవేద్యం సమర్పించి మొక్కుబడులు తీర్చు కున్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు భూతరాజు జంగయ్య, శేఖర్, కృష్ణ, బి. యాదయ్య, బాలకృష్ణ, వెంకయ్య, యాదగిరి, కోనాపురం రాజు, కంచర్ల వెంకటగిరి, జంగయ్య, క్రిష్ణ, రమేష్, శివ, బాలకిష్టి , మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు పకడ్బందీ చర్యలు చేపట్టాలి

## – కాంగ్రెస్ ఎస్టీసెల్ మండలాధ్యక్షులు హరిలాల్ నాయక్




మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 29): నేరాల అధుపు, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు పకడ్బందీ చర్యలు చేపట్టి ప్రజల మన్ననలు పొందాలని కాంగ్రెస్ ఎస్టీసెల్ మాడ్గుల మండలాధ్యక్షులు నేనావత్ హరిలాల్‌నాయక్ కోరారు. నేరరహిత సమాజ నిర్మాణంలో పోలీసులు పాత్ర అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. మాడ్గుల మండల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎస్. విష్ణువర్ధన్‌రెడ్డి, ఎస్.ఐ ఉపేందర్‌లను సోమవారం హరిలాల్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి రాబోవు లోక్‌సభ ఎన్నికలు మొదలు మండలంలో స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని కోరినట్లు తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ ఎస్టీసెల్ నాయకులు ఉన్నట్లు ఆయన వివరించారు.

# రాష్ట్రంలో బీజేపీ పార్టీ అధిక స్థానాల్లో గెలువబోతుంది

- అన్నీ సర్వేలు వెల్లడిస్తున్నాయి
- బీజేపీ పార్టీ నేత వీరేందర్ గౌడ్ వెల్లడి



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న నేతలు

తాండూరు మేజర్ న్యూస్ (ఏప్రిల్ 29): తెలంగాణా రాష్ట్ర ములో బీజేపీ పార్టీ అభ్యర్థులు అధిక స్థానాల్లో గెలుపొందనున్నట్లు బీజేపీ పార్టీ కి చెందిన సీనియర్ నేత వీరేందర్ గౌడ్ పేర్కొన్నారు. తాండూరు పట్టణంలోని దుర్గ గ్రాండ్ హోటల్ లో సోమవారం నాడు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

బీజేపీ పార్టీ గాలి బాగా ఉన్నది అని ఆయన అన్నారు ప్రధాని నరేంద్ర మోడీ ప్రభంజనం తో దేశ వ్యాప్తంగా నాలుగు వందల సీట్లు సాధిస్తాం అని అన్నారు. చేవెళ్ల పార్లమెంట్ బీజేపీ పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కుడా అధిక మెజార్టీ తో గెలుస్తారు అని అన్నారు. సాధ్యం కాని హామీలను ఇచ్చి ప్రజలను నిలువు గా మోసం చేస్తూన్న కాంగ్రెస్ ఉనికి కోసం పోటీ చేస్తున్న బి అర్ ఎస్ పార్టీ నీ ప్రజలు నమ్మే స్థితిలో లేరు అని అన్నాను స్థానిక ఎమ్మెల్యే కు రంజాన్, బక్రీద్ పండుగ లు మాత్రమే గుర్తుకు వస్తాయి అని అన్నారు. వారికీ హిందువు పండుగలు గుర్తుకు రావు అన్నారు. ఈ సమావేశం లో బీజేపీ పార్టీ నేతలు రమేష్ కుమార్, బలేశ్వర్ గుప్తా, కృష్ణ ముదిరాజ్, వెంకట్, లలిత తదితరులు పాల్గొన్నారు.

# నేడు జరిగే మందకృష్ణ మాదిగ సభను విజయవంతం చేయాలి

- చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే రత్నం



వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 29): నేడు సాయంత్రం వికారాబాద్ జిల్లా చిగుళ్లపల్లి మైదానంలో బిజెపి పార్టీకి మద్దతు తెలుపుతున్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మందకృష్ణ మాదిగ వస్తున్న సందర్భంగా సభను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే రత్నం అన్నారు. నేడు వికారాబాద్ కు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ బిజెపికి మద్దతుగా సభ నిర్వహించేందుకు వస్తున్న తరుణంలో సోమవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఒక హోటల్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వడ్ల నందు మాట్లాడుతూ... ఎమ్మార్పీఎస్ నాయకులు మందకృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణ జరిగేంతవరకు తన పోరాటం ఆపేది లేదని నమ్మకం కల్పించి ఎంతో మంది జాతీయ నాయకులను కదిలించిన ఘనత ఆయనదన్నారు.కొంతమంది సోషల్ మీడియా ద్వారా బిజెపి అధికారంలోకి వస్తే రాజ్యాంగం మార్చేస్తుందని, కులాల మధ్య చిచ్చు పెడుతుందని తప్పుడు ప్రచారం చేస్తుండని వాటన్నిటిని తిప్పి కొట్టి బిజెపితోనే దేశం అభివృద్ధికి బాటలు వేస్తుందని, అన్ని జాతుల వారు అభివృద్ధి చెందుతారని నమ్మకం ఉందన్నారు. తప్పుడు ప్రచారం చేస్తున్న వారికి త్వరలోనే తగిన గుణపాఠం దక్కుతుందన్నారు. దేశంలో ఏ పార్టీ కూడా ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలుపలేదని ప్రధాని మోదీ స్వయంగా కమిటీలను ఏర్పాటు చేసి ఎస్సీ వర్గీకరణ కోసం కృషి చేశారన్నారు. ముందు కృష్ణ మాదిగ జీవితం ఎస్సీ వర్గీకరణ కోసమే అంకితం అన్నట్లుగా ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా ఉద్యమాన్ని చేశారని గుర్తు చేశారు. దేశంలో మాల మాదిగలు ఎదుర్కొంటున్న సమస్యను క్షుణ్ణంగా తెలుసుకొని వారికి హామీ ఇవ్వడం ద్వారా భారతీయ జనతా పార్టీకి మద్దతుగా వచ్చి పార్టీ గెలుపు కోసం మందకృష్ణ మాదిగ కృషి చేస్తున్నారని తెలిపారు. దేశంలోని అన్ని ఉపకులాలు మందకృష్ణ మాది కు రుణపడి ఉంటాయని తెలిపారు. చేవెళ్లలో గెలిచేది బిజెపి ఎార్టీలను ఇతర పార్టీలకు అర్థమైందని అందుకే కొంతమంది నాయకులు ఇంటి నుంచి కూడా బయటకు రావడం లేదన్నారు. మరికొన్ని రోజుల్లో వికారాబాద్ నియోజకవర్గము కాశాయంగా మారిపోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపి పార్టీ కోఆర్డినేటర్ వడ్ల నందు, బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఆనంద్, నవీన్, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు గాలయ్య, వివిధ నియోజకవర్గాల ఎమ్మార్పీఎస్ నాయకులు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# నేడే వాహనాల పన్ను బకాయిలను చెల్లించండి

- నేటితో గడువు ముగుస్తుంది
- చెల్లించని వాహనాలకు 200 శాతం అపరాధ రుసుము తప్పదు
- పన్ను బకాయి వాహనాలను రేపటి నుండి ప్రత్యేక తనిఖీలు
- జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటరెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 29): వాహనాల పన్ను బకాయిలను ఏప్రిల్ 30 లోగా చెల్లించాలని జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటరెడ్డి తెలిపారు. త్రైమాసిక పన్ను బకాయి చెల్లింపు వాహనాలకు ఏప్రిల్ 30 తేదీతో గడువు ముగుస్తుందని దీన్ని దృష్టిలో పెట్టుకొని వాహనాల చెల్లింపులు మీ సేవలో గాని ఆన్ లైన్ లో గాని చెల్లించవచ్చని ఆయన అన్నారు, గడువు పూర్తయి పన్ను బకాయి చెల్లించని వాహనాలకు 200 శాతం అపరాధ రుసుము విధించబడుతుందని, పన్ను బకాయి చెల్లించని వాహనాలను మే 1వ తేదీ నుండి ప్రత్యేక తనిఖీలు నిర్వహించి రుసుము చెల్లించేలా చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.

జిల్లాలో సుమారుగా 5000 వాహనాలకు సుమారుగా రెండు కోట్ల వరకు పన్ను బకాయిలు ఉన్నాయని ఆయన అన్నారు. పన్ను బకాయిలు చెల్లించని వాటిలో ఎక్కువగా ట్రాక్టర్, ట్రైలర్‌లు, భారీ వాహనాలు, మధ్య, చిన్న వాహనాలు, హార్వెస్టర్ ( వ్యవసాయ సంబంధిత) , రింగ్ మౌంటెడ్ వాహనాలు ( బోర్లు వేసే వాహనాలు), గ్రామపంచాయతీ, మున్సిపల్ వాహనాలు, ప్యాసింజర్ వాహనాలు, స్కూలు బస్సులు, సీసీ (టూరిస్టు) బస్సులు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఇట్టి వాహనాల యజమానులు గడువులోగా పన్ను చెల్లించాలని, ఏదైనా సమాచారం కొరకు ఫోన్ నెంబర్ 9848528441 ను ద్వారా సంప్రదించవలసిందిగా ఆయన తెలిపారు.

# రాహుల్ గాంధీతోనే సమన్యాయం

- చేవెళ్ల ఎంపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించండి
- బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో భారీగా చేరికలు
- ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి





పూడూరు మేజర్ న్యూస్ (ఎప్రిల్ 29): దేశంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగాలంటే రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని మిర్జాపూర్ గ్రామంలోని ఓ వ్యవసాయ క్షేత్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురేందర్ ఆధ్వర్యంలో మండల స్థాయి విస్తృత సమావేశం నిర్వహించారు. పలువురు బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని రంజిత్ రెడ్డి భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలను ప్రజలు నమ్మడం లేదని అన్నారు. ప్రధాని మోదీ దేశ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలకు అండగా ఉంటుందని తెలిపారు. మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు కడుమూరు ఆనందం రఘునాథ్ రెడ్డి సొసైటీ చైర్మన్ సతీష్ రెడ్డి, ఎంపీటీసీ హారిఫ్ ఖాన్, మాజీ ఎంపీపీ భగవాన్ దాస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, షకీల్ బాదం శ్రీనివాస్ గుప్తా, శ్రీనివాస్ గుప్తా, సుభాష్ గోవర్ధన్ రెడ్డి ,అఫ్జల్ సుధాకర్ రెడ్డి ,వేణుగోపాల్, రాజ వర్ధన్ రెడ్డి, శ్రీనివాస్, వీరేశం, గోవర్ధన్, మోయిన్ పాషా సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈవిఎం స్ట్రాంగ్ రూంల వద్ద పటిష్ట భద్రతా చర్యలు తీసుకోవాలి

- సాధారణ పరిశీలకులు డాక్టర్: ప్రియాంక శుక్లా



స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలిస్తున్న సాధారణ పరిశీలకులు డాక్టర్: ప్రియాంక శుక్లా

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 29): మల్కాజిగిరి పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో లో పోలింగ్ ముగిసిన అనంతరం అసెంబ్లీ సెగ్మెంట్ల లలో ఇవిఎం స్ట్రాంగ్ రూంల వద్ద పటిష్ట భద్రతా చర్యలు తీసుకోవాలని సాధారణ పరిశీలకులు డాక్టర్: ప్రియాంక శుక్లా అన్నారు. సోమవారం ఎన్నికల సాధారణ పరిశీలకులు, జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి తో కలిసి హోలీ మేరీ కాలేజీలో ఏర్పాటు చేసిన అసెంబ్లీ సెగ్మెంట్లు మల్కాజిగిరి,మేడ్చల్, కుత్బుల్లాపూర్ ,కూకట్ పల్లి, ఉప్పల్ ఇవిఎం లను భద్రపరిచేందుకు ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూంలను తనిఖీ చేశారు. అవసరమైన చోట తక్షణమే మరమ్మతులు చేపట్టి పనులు పూర్తి చేయించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అవసరమైన ఏర్పాట్లపై అధికారులకు సలహాలు సూచనలు చేశారు.స్ట్రాంగ్ రూంల వద్ద నిరంతరం అప్రమత్తంగా వుంటూ, నిఘా ఉంచాలన్నారు. సిసి కెమెరాల ఏర్పాట్లను పరిశీలించారు. స్ట్రాంగ్ రూం చుట్టూ పహారా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో కీసర ఎమ్మార్వో అశోక్ కుమార్, కీసర సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రంజిత్ రెడ్డి నాకు పోటీనే కాదు

- బీజేపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి




బీజేపి ఓబీసీ మోర్చ సమావేశంలో మాట్లాడుతున్న బీజేపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి

పరిగి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 29): సార్వత్రిక ఎన్నికల్లో తనకు కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి నాకు అసలు పోటీనే కాదని చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. పరిగిలో ఏర్పాటు చేసిన భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా సమావేశంలో ఆయన ముఖ్య అతిథి గా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి ఎన్నికల్లో తనకు ఏమాత్రం పోటీ ఇవ్వలేదని పేర్కొన్నారు. ఎన్నికల్లో తాను 3 లక్షల మెజారిటీతో గెలుపొందుతానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గత ఐదేళ్లలో రంజిత్ రెడ్డి ఎంపీ పదవీని అడ్డు పెట్టుకొని దాణా స్కాం, కోడిగుడ్ల స్కామ్ లో కోట్లు సంపాదించారని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆరోపించారు. తన రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం హిందువులు పవిత్రంగా భావించే హనుమాన్ ఆలయాన్ని కూలగొట్టిన నీచమైన చరిత్ర రంజిత్ రెడ్డి అని ఆయన విమర్శించారు. రంజిత్ రెడ్డి లాంటి వ్యాపారులకు చేవెళ్ల ప్రజలు ఈ ఎన్నికల్లో తప్పకుండా గుణపాఠం చెబుతారని విశ్వేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ వ్యాప్తంగా కూడా భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలవ బోతున్నారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సుమారు 12 స్థానాల్లో బిజెపి పార్లమెంట్ అభ్యర్థులు ఘన విజయం సాధిస్తారన్నారు. ఈ సమావేశంలో బిజెపి పరిగి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరికలు



యాలాల్, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 29): మండల పరిధిలోని పేర్కంపల్లి గ్రామ నాయకులు బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి వలసలు తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నర్సిరెడ్డి, యాలాల పిఏసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, బుయ్యని శివ కుమార్ రెడ్డి, గ్రామ నాయకులు నరేందర్ గౌడ్, హరీష్ గౌడ్, పార్టీ లో చేరిన వారు మాజీ సర్పంచ్ శానప్ప, నరేష్, శేఖర్, మల్లేష్, యాదప్ప, అశోక్, యువనాయకులు పలువురు పార్టీలో చేరారు.

# చేవెళ్ల పార్లమెంట్‌ను అభివృద్ధిలో అగ్రగామిగా తీర్చిదిద్దే బాధ్యత నాది

- యువతకు ఉపాధిమార్గం చూపే బాధ్యత కూడా నాదే
- బీజేపీ యువసమ్మేళనంలో

**బీజేపీ చేవెళ్ల ఎంపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి**

వికారాబాద్,మేజర్‌న్యూస్(ఏప్రిల్29)ఃచేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గాన్ని భవిష్యత్తులో అత్యుత్తమ నియోజకవర్గంగా తీర్చిదిద్దే బాధ్యత తనదేనని చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు.సోమవారం ఆయన వికారాబాద్ జిల్లా కేంద్రంలోని కొండా బాలకృష్ణారెడ్డి ఫంక్షన్ హాల్లో నిర్వహించిన భారతీయ జనతా పార్టీ యువ మోర్చా సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ....రాజకీయాలకు అతీతంగా ఈ సార్వత్రిక ఎన్నికల్లో తన గెలిపించేందుకు కృషి చేయాలని కోరారు. చేవెళ్లలోని యువతి యువకులకు ఉపాధి మార్గం చూపే బాధ్యత తనదన్నారు. గతంలో తన ఎంపీగా ఉన్న సమయం లో అనేక స్కిల్ డెవలప్ మెంట్ ప్రోగ్రాములు పెట్టి స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన విషయాన్ని ఆయన ఈ సందర్బంగా గుర్తు చేశారు. మరోసారి తనని గెలిపించడం ద్వారా జాతీయ, అంతర్జాతీయ కంపెనీలు చేవెళ్ల ప్రాంతంలో పెట్టుబడులు పెట్టేలా కృషి చేస్తానని ఆయన చెప్పారు. రానున్న రెండు వారాలు దేశంలోని యువతి యువకుల బంగారు భవిష్యత్తుకు అతి కీలకమని అన్నారు. దేశ అభివృద్ధి కోసం పాటుపడిన భారతీయ జనతా పార్టీని, నరేంద్ర


మాట్లాడుతున్న కొండా విశ్వేశ్వర్ రెడ్డి.

మోడీని మరోసారి అధికారంలోకి తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు. హిందూ ధర్మ పరిరక్షణ కోసం నరేంద్ర మోడీ చేపట్టిన పనులను ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ రాజకీయాల పేరిట ముస్లిం మైనార్టీలను విభజిస్తుందని వారి కుట్రలను చదువుకున్న విద్యార్థులు యువకులు, విజయవంతంగా తిప్పి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. యువతకు ఆదర్శంగా నిలవాల్సిన రాహుల్ గాంధీ యూపీలో పోటీ చేయలేక పారిపోయాడని ఏద్దేవా చేశారు. ఈ సమావేశంలో వికారాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షుడు మాధవ రెడ్డి,నాయకులు, కార్యకర్తలు బీజేవైఎం సభ్యులు పాల్గొన్నారు.

# తనిఖీల్లో పట్టుబడ్డ డబ్బులు సీజ్

- కుల్కచర్ల ఎస్ఐ అన్వేష్ రెడ్డి


సీజ్ చేసిన డబ్బులతో పోలీసులు

కుల్కచర్ల మేజర్ న్యూస్ (ఏప్రిల్ 29)ః ఎన్నికల నిబంధనలను విరుద్ధంగా డబ్బు మద్యం రవాణా చేస్తే కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ అన్వేష్ రెడ్డి తెలిపారు. పోలీస్ స్టేషన్ లో ఆయన మాట్లాడుతూ ఎన్నికల తనిఖీల్లో భాగంగా పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా మండల పరిధిలోని అంతారం గేట్ సమీపంలో వెహికల్ చెకింగ్ చేస్తుండగా గండేడ్ గ్రామానికి చెందిన అభినవరెడ్డి తన వెన్యూ కారులో కుల్కచర్ల నుండి మహబూబ్ నగర్ వెళ్ళే మార్గంలో అంతారం గేట్ సమీపన10 లక్షలు తీసుకెళ్తున్నాడు అట్టి డబ్బులకు ఎలాంటి ఆధారాలు ఏమి చూపించక పోవడంతో అట్టి డబ్బులను సీజ్ చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

# కేంద్రంలో మరోమారు మోడీ పాలనను కోరుకుంటున్న ప్రజలు

**– బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్**


సమావేశంలో మాట్లాడుతున్న ఈటెల రాజేందర్.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఏప్రిల్ 29) : మరో సారి కేంద్రంలో మోడి పాలనను ప్రజలు కోరుకుంటున్నారని మల్కాజిగిరి పార్లమెంట్ బిజేపీ పార్టీ అభ్యర్థి ఈటెల రాజేందర్ అన్నారు. ఘట్‌కేసర్ మండలం కాచవాని సింగారం పరిధిలోని సుప్రభాత్ టౌన్ షిప్‌లో సోమవారం జరిగిన సమావేశంలో ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, నర్సింహా రెడ్డి విద్యా సంస్థల అధినేత నల్ల నర్సింహా రెడ్డిలతో కలసి ఆయన పాల్గొని మాట్లాడుతూ మోడీ 9ఏళ్ళు దేశాన్ని అన్ని రంగాలలో అగ్రగామిగ నిలిపారని, శాంతి భద్రతలు నెలకొల్పారని గుర్తు చేశారు. బిజేపీ పార్టీపై బీఆర్ఎస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీలు అసత్య ప్రచారాలు చేస్తున్నాయని, ఎవరు ఎన్ని చేపిన మరో సారి మోడీ పాలన రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటానని కమల పువ్వు గుర్తుకు ఓటు తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షుడు చలువాది ప్రవీన్ రావు, ప్రధాన కార్యదర్శి ప్రభంజన్ గౌడ్, నాయకులు కొంతం వెంకట్‌రెడ్డి, బస్వరాజ్ గౌడ్, నరేందర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**సొంత గూటికి చేరిన కాచవాని సింగారం తాజా మాజీ సర్పంచ్ కొంతం వెంకట్‌రెడ్డి**



ఘట్‌కేసర్ మండలం కాచవాని సింగారం సుప్రభాత్ టౌన్ షిప్‌లో జరిగిన సమావేశంలో తాజా మాజీ సర్పంచ్ కొంతం వెంకట్ రెడ్డి ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, నల్ల నర్సింహా రెడ్డిల ఆధ్వర్యంలో మల్కాజిగిరి పార్లమెంట్ బిజేపీ పార్టీ అభ్యర్థి ఈటేల రాజేందర్ సోమవారం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ మేరకు ఈటెల రాజేందర్ మాట్లాడుతూ బీజేపీ పార్టీకి ప్రజలలో మంచి ఆదరణ ఉందని, మోడీ పాలనకు ఆకర్షితులై నాయకులు ప్రజా ప్రతినిధులు బీజేపీలో చేరుతున్నారని, కేంద్రంలో మోడీ హాట్రీక్ సాధించనున్నారని గుర్తు చేశారు. నాయకులు కార్యకర్తలు ఐక్యతతో పార్టీ అభ్యునతికి కృషి చేయాలని సూచించారు. అనంతరం కొంతం వెంకట్ రెడ్డి మాట్లాడుతూ తనకు రాజకీయ జీవితాన్ని ఇచ్చింది బీజేపీ పార్టీయేనని, అలాంటిది దశబ్దాల తర్వాత తిరిగి సొంత గూటికి చేరుకోవడం అనందంగా ఉందని తెలిపారు. బీజేపీ పార్టీ అభ్యర్థి ఈటెల రాజేందర్ గెలుపుకోసం నిరంతరం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలు ఇంటింటికి వివరించాలి

- మరోసారి మోడీ ప్రభుత్వాన్ని కోరుకుంటున్న దేశ ప్రజలు
- ఎంపీపీ విజయలక్ష్మిరమణారెడ్డి


ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 29) ఃకేంద్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటికి వివరించి ఓట్లు అడగాలని ఎంపీపీ విజయలక్ష్మిరమణారెడ్డి అన్నారు. బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి మద్దతుగా సోమవారం మండల పరిధిలోని ఎన్కేపల్లి, కమ్మెట, ఊరెళ్ల గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కాని హామీలతో ప్రజలను మభ్యపెట్టి మోసం చేసిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో మరోసారి ప్రజలను మోసం చేసి ఓట్లు దండుకోవాలని చూస్తుందని విమర్శించారు. ఆరు గ్యారంటిలతో గద్దె నెక్కిన కాంగ్రెస్ పార్టీ హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు. గత పదేళ్లలో మోడీ ప్రభుత్వం ప్రజాసంక్షేమాభివృద్ధి కోసం ఎంతో కృషి చేసిందన్నారు. దేశ ప్రజలంతా బీజేపీ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారన్నారు. ఈసమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు దేవర పాండురంగారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్‌రెడ్డి, బీజేవైఎం నియోజకవర్గం కన్వీనర్ అల్లవాడ శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు గాజులగూడెం శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు కృష్ణారెడ్డి, వైభవ్‌రెడ్డి, మచ్చేందర్‌రెడ్డి, మధుకర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, యాదయ్య, నవీన్, గాంధీ తదితరులు ఉన్నారు.


ప్రచారంలో ఓట్లు అడుగుతున్న బీజేపీ నాయకులు

# కార్మికుల చట్టాలను అమలు చేయాలి

**జిల్లా ప్రదాన కార్యదర్శి బుద్దల జంగయ్య**

కొందుర్గు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 29 ) : కేంద్ర ప్రభుత్వం కార్మికుల చట్టాలను దృష్టిలో పెట్టుకుని అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రదాన కార్యదర్శి బుద్దల జంగయ్య అన్నారు. సోమవారం కొందుర్గు మండల కేంద్రంలో మేడే గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రదాన మంత్రి నరేంద్రమోడి 44 కార్మిక చట్టంలో 29 చట్టాలను రద్దు చేశారని విమర్శించారు. రోజురోజుకు నిత్యవసర సరుకుల, పెట్రోల్, డిజిల్, వస్తువులపై ధరలు పెంచి సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నారని అన్నారు. మేడేను జయప్రదం చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వాన్ని అధికారంలోకి రాకుండా అడ్డకోవాల్సిన బాద్యత



ఈతరం యువతపై ఉంటుందని అన్నారు. బిజేపి హటావో, దేశ్కో బచివో అని నినాదించి బిజేపిని ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయితి కార్మికులు బాగమ్మ, సత్యమ్మ, జంగమ్మ, అమృత, మంజుల, నర్సమ్మ, లక్ష్మమ్మ, చెంద్రయ్య, రాములు, నర్సింహులు, తదితరులు పాల్గోన్నారు.

# ఈసారి బిజెపికి తిరుగులేదు

- కాంగ్రెస్ పార్టీకి ఓటమి భయం పుట్టుకుంది
- దేశానికి ఆదర్శ నాయకుడు ప్రధాని నరేంద్ర మోడీ
- మూడవసారి అధికారం చేపట్టడం ఖాయం
- చేవెళ్ల చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి



ప్రచారం చేస్తున్న ఎంపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

పూడూరు మేజర్ న్యూస్ (ఏప్రిల్ 29): కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం అడ్డగోలు హామీలను ఇస్తుందని చేవెళ్ల బిజెపి పార్టీ ఎంపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ మూడవసారి ప్రధానమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు పూడూరు మండల కేంద్రంలో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్రంలో బిజెపి పార్టీ మూడోసారి అధికారం లోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బిజెపి నాయకులు సైనికులు లాగా పనిచేసి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం అడ్డగోలుగా ప్రయత్నిస్తుందని మండిపడ్డారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ దేశ ప్రజలంతా తమ కుటుంబ సభ్యులుగా భావించి వారి బంగారు భవిష్యత్తు కోసం పనిచేస్తున్నారని సూచించారు. రాహుల్ గాంధీ ఈ దేశ ప్రధాని అయితే ఈ దేశం 100 ఏళ్ళు వెనక్కి పోతుందని ఆయన జోష్యం చెప్పారు. బిజెపి పార్టీకి వస్తున్న ఆదరణను చూసి రాహుల్ గాంధీ నుండి కిందిస్థాయి నాయకుల వరకు నిద్ర పట్టడం లేదని చురకలు అంటించారు పేద ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి చేవెళ్ల లో కాంగ్రెస్ పార్టీ గెలవాలని ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ప్రతి పేద కుటుంబం సంతోషంగా ఉండాలంటే బిజెపి పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. మే 13న జరిగే ఎన్నికల్లో బిజెపి పార్టీ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మిట్ట పరమేశ్వర్ రెడ్డి మల్లేశం పటేల్ రాఘవేందర్ జాజుల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ను గెలిపించాలి

- పరిగి పట్టణంలో ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే టీఆర్ఆర్



ఎన్నికల ప్రచారంలో భాగంగా ఓటును అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే టీఆర్ ఆర్, రంజిత్ రెడ్డి సతీమణి సీతా దేవి

పరిగి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 29): పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నీ అత్యధిక మెజారిటీతో రంజిత్ రెడ్డి ను గెలిపించాలని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం పరిగి పట్టణంలో పార్లమెంటు ఎన్నికల సందర్భంగా డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి, ఎంపీ రంజిత్ రెడ్డి సతీమణి సీతా దేవి, ఎమ్మెల్యే సతీమణి ఉమా రామ్మోహన్ రెడ్డి లతో కలిసి పట్టణంలో శ్రీనివాస కాలనీ ప్రేమ్ నగర్ ఎన్టీఆర్ నగర్ కాలనీలో ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ఎంపీ రంజిత్ రెడ్డి గారి హస్తము గుర్తుకు ఓటు వేసి వారి గెలుపుకై కృషి చెయ్యాలని.. దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడం ఆవశ్యకమని బిజెపి లాంటి పార్టీ మళ్లీ ఒకసారి గెలిస్తే రిజర్వేషన్లను తీసివేస్తుందని భవిష్యత్తులో బడుగు బలహీన వర్గాల బతుకు అంధకారం అవుతుందని తెలిపారు. బీజేపీ రాజ్యాంగాన్ని మార్చాలనే ఆలోచనలో ఉందని అది గ్రహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి

# ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా సహకరించాలి

### ఎన్నికల సాధారణ పరిశీలకులు డాక్టర్: ప్రియాంక శుక్లా

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 29): పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని ఎన్నికల సాధారణ పరిశీలకులు డాక్టర్: ప్రియాంక శుక్లా అన్నారు.సోమవారం రోజున వీసీ మీటింగ్ హాల్లో పోలీస్ పరిశీలకులు డాక్టర్: రామేశ్వర్ సింగ్, వ్యయ పరిశీలకులు ధ్రువ్ భోళా, మనోజ్ అలోక్ లక్రా, జిల్లా ఎన్నికల కలెక్టర్ అధికారి గౌతం వివిధ రాజకీయ పార్టీ ల అభ్యర్థులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పార్టీ అభ్యర్థులకు ఎన్నికల విధి విధానాలు వివరించారు. జిల్లాలో ఫ్లయింగ్ స్క్వాడ్ టీములు పర్యవేక్షణ చేస్తుంటాయని తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున రాజకీయ పార్టీలు అభ్యర్థులు చేసే ప్రతి ఖర్చును ఎప్పటికప్పుడు నమోదు చేయాలని అన్నారు. ఎంసి ఎంసి సెల్ ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం, ప్రచురణ ముందస్తు అనుమతి లేకుండా ప్రకటనలు ప్రసారం చేయడం సంబంధిత అభ్యర్థి ప్రచార ఖర్చులో వాటిని లెక్కించడం జరుగుతుందని తెలిపారు.సోషల్ మీడియాలో అభ్యర్థుల రాజకీయ ప్రకటనలు వంటివి సకాలంలో ఆమోదిస్తూ మంజూరు చేయడం జరుగుతుంది. పోలీస్ పరిశీలకులు మాట్లాడుతూ... అన్ని రాజకీయ పార్టీ లు ఎన్నికల సంఘం నియమనిబంధనల కు లోబడి వ్యవహరించాలన్నారు. జిల్లాలో మోడల్ కోడ్‌ఆఫ్ కండక్ట్ ప్రకారం పార్టీల అభ్యర్థులు నడుచుకోవాలన్నారు. పార్టీలు అభ్యర్థులు ముందస్తుగా సువిధ యాప్ ద్వారా అనుమతులు తీసుకొని సమావేశాలు, ర్యాలీలు తీసుకొని నిర్వహించాలన్నారు. కరపత్రాలు, పోస్టర్లు, ఫ్లెక్సీలు ,ముద్రించినట్లు ప్రింటర్ మరియు ప్రచురణ కర్తలు ఎన్నికల ప్రాతినిధ్యం చట్టం ప్రకారం నిబంధనలు పాటించాలన్నారు.సువిధ యాప్ 24 గంటలు అందుబాటులో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, రాజకీయ పార్టీల అభ్యర్థులు పాల్గొన్నారు.




ఎన్నికల సాధారణ పరిశీలకులు డా.ప్రియాంక శుక్లా

# కాంగ్రెస్‌లో చేరిన చీర్యాల మాజీ సర్పంచ్ ధర్మేందర్

కీసర,మేజర్ న్యూస్:చీర్యాల్ మాజీ సర్పంచ్, యువ నాయకుడు తుంగ ధర్మేంధర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డిని సోమవారం ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం టీపీసీసీ ఉపాధ్యక్షుడు మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్‌ను కలసి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం తన వంతు కృషి చేస్తానని అందరిని కలుపుకొని ముందుకుపోతానని ధర్మేందర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కీసర మండలం కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ కోల కృష్ణ యాదవ్, నరసింహ యాదవ్, చిందం అరుణ్ కుమార్, సింగిరెడ్డి శశిధర్ రెడ్డి, సింగిరెడ్డి శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# డిఎస్పి కార్యాలయం ముందు ఒంటిపై పెట్రోల్ పోసుకుని యువకుడు హల్‌చల్

- పోలీస్‌లకు తమకు న్యాయం చేయాలని డిమాండ్




వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 29): వికారాబాద్ పట్టణంలోని డిఎస్పి కార్యాలయంలో ధారూర్ మండల హరిదాస్‌పల్లి గ్రామానికి చెందిన గట్టపల్లి రాజు అనే యువకుడు ఒంటిపై పెట్రోల్ పోసుకొని హల్‌చల్ చేశాడు. గత నెల రోజుల క్రితం తన ఇంటి నిర్మాణంలో గొడవ పడి అదే గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ప్రవర్తన వలన తన తండ్రి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని రాజు పేర్కొన్నారు. అదేసమయంలో పోలీస్‌లకు ఫిర్యాదు చేయగా అప్పటి నుండి అతనిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. పోలీస్ అధికారుల చుట్టు ఎన్ని సార్లు తిరిగి ఎలాంటి న్యాయం చేయడం లేదని అందువలన తను మనస్తాపం చెంది డిఎస్పి కార్యాలయం ముందే పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకోవడానికి నిర్ణయించుకోవడం జరిగిందన్నారు. ఇది ఇలా ఉండగా పెట్రోల్ పోసుకొని హల్‌చల్ చేసిన రాజును పోలీస్ అధికారులు పెట్రోల్ డబ్బాను తీసుకొని అతనికి సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. ఈ విషయంపై జిల్లా ఎస్పి ఎన్.కోటిరెడ్డి స్పందిస్తూ పోలీస్‌లపై అతను చేసే ఆరోపణలలో నిజం లేదని, తన తండ్రి మృతి విషయంలో న్యాయపరమైన విచారణ కొనసాగుతుందని ఒక ప్రకటనలో తెలిపారు.

# మాదిగలను వంచించిన కాంగ్రెస్‌ను ఓడిస్తాం..

- మాదిగలకు మద్దతుగా నిలిచిన బీజేపీ నీ గెలిపిస్తాం
- బిజెపి తోనే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధ్యం
- చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపుకై.. ఎమ్మార్పీఎస్ కృషి
- ఎమార్పిఎస్ జిల్లా ఉప అధ్యక్షుడు జగన్ మాదిగ

కోట్ పల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 29): మాదిగలను వంచించిన కాంగ్రెస్ను ఓడించి మాదిగలకు మద్దతుగా నిలిచిన బిజెపిని భారీ మెజారిటీతో గెలిపిస్తామని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జగన్ మాదిగ అన్నారు. పార్లమెంటు ఎన్నికల సందర్భంగా సోమవారం కోటపల్లి మండలం కొత్తపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ప్రసాద్ మాదిగ ఆధ్వర్యంలో బిజెపి చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డికి మద్దతుగా ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు జగన్ మాదిగ తదితరులతో కలిసి ప్రచారం నిర్వహించారు. జిల్లా ఉపాధ్యక్షులు జగన్ మాదిగ మాట్లాడుతూ... 30 సంవత్సరాల మాదిగల కల, ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కు మోదీప్రభుత్వం కృషి చేస్తున్నాదని, మాదిగలకు న్యాయం చేసే భారతీయ జనతా పార్టీకి మా పూర్తి మద్దతును అందించి చేవెళ్ల పార్లమెంటు అభ్యర్థిగా బరిలో నిలిచిన కొండ విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించేందుకు మనందరం కృషి చేయాల్సిన అవసరం ఉందని ఇంటింటి ప్రచారం చేశారు. గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ కమిటీలతో బిజెపికి మద్దతుగా నిలిచి గెలుపుకు కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ మాదిగలకు చేసిన మోసాన్ని తిప్పి కొడతారని , త్వరలో జరిగే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ కి తగిన గుణపాఠం చెప్తామని అన్నారు. మాదిగలంతా బిజెపికి ఓటు వేసి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో శ్రీకాంత్ మాదిగ, వెంకట్ మాదిగ, నవీన్ మాదిగ తదితరులు ఉన్నారు.



# పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్



సమావేశంలో ఎమాట్లాడుతున్న అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

వికారాబాద్‌జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఎప్రిల్ 29)ః పార్లమెంటు ఎన్నికలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ను సద్వినియోగం చేసుకోవాలని వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల విధులను నిర్వహించే సెక్టోరల్ అధికారులు, పోస్టల్ బ్యాలెట్, హోమ్ ఓటింగ్ సిబ్బందికి కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సోమవారం పోస్టల్ బ్యాలెట్ పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ విచ్చేసి పలు సూచనలు, సలహాలను ఇచ్చారు. ఎన్నికల విధుల్లో ఉన్నామని ఓటు వేయడంలో నిర్లక్ష్యం వహించకుండా తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. పోస్టల్ బ్యాలెట్ , హోమ్ ఓటింగ్, పిడబ్ల్యుడి ఓటింగ్ విషయం లో గోప్యతతో నిర్వహించాలని తెలిపారు . 85 సంవత్సరాలు దాటిన వయోవృద్ధులు, 40% పైబడి ఉన్న అంగవైకల్య కలిగిన వారు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునే క్రమంలో పోలీస్, డిపిఓ , పోలింగ్ అధికారి, బూతు స్థాయి అధికారులతో పాటు వీడియో గ్రాఫర్ తప్పనిసరిగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. పోస్టల్ బ్యాలెట్ శిక్షణ కార్యక్రమంలో పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి, డిపిఓ జయసుధ, ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి, కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరావు, ఎన్నికల మాస్టర్ ట్రైనర్స్ రామ్ రెడ్డి, వీరకాంతం లు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న అధికారులు.

# బహుజనులారా నిద్ర లేవండి

## ● బహుజన ముద్దుబిడ్డను గెలిపిద్దాం
## ● జిల్లా బీసీ సేన ప్రెసిడెంట్ కాట్నా ప్రవీణ్



పూడూరు మేజర్ న్యూస్ (ఎప్రిల్ 29)ః కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందని జిల్లా బీసీ సేన అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ వింగ్ అధ్యక్షులు కాట్న ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బహుజనులంతా ఏకమై బడుగు బలహీన వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలంటే చేవెళ్ల బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజును భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఆచరణకు సాధ్యం కానీ హామీలను ఇచ్చిందని మండిపడ్డారు 100 రోజుల్లో సంక్షేమ పథకాలు అమలు చేస్తామని మాట మార్చి ఈరోజు పార్లమెంట్ ఎన్నికలు రాగానే ఆగస్టు 15 కు దేవుళ్ళ పైన ప్రమాణాలు చేయడం బావ్యంగా ఉందా పని ప్రశ్నించారు. రైతులు రైతుబంధు అడిగితే మంత్రులు చెప్పులతో సమాధానాలు ఇవ్వడం ప్రజాస్వామికమని అలాంటి నాయకులకు ఓటు వేసి మరోసారి మోసపోవద్దని సూచించారు. బిజెపి నాయకులదేమో కార్పొరేట్ రాజకీయం కాంగ్రెస్ వాళ్లదేమో మోసపూరిత రాజకీయం అంటూ ధ్వజమెత్తారు బహుజనలంతా నిద్రలేచి మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ లందరూ ఏకమై బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్లు కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు

## : మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్



మేడ్చల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 29) :మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజవర్గం లోని ఏ వార్డుకు వెళ్ళినా ఏ గల్లికి వెళ్ళినా ప్రజల నుండి బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థికి ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని బీఆర్ఎస్ పార్టీ మేడ్చల్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్ తెలిపారు. సోమవారం మేడ్చల్ మండలం లింగాపూర్, మైసిరెడ్డిపల్లి, ఎల్లంపేట్ గ్రామాలలో నిర్వహిం చిన ఇంటింటి ప్రచారంలో మల్కాజ్ గిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి సోదరుడు లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు దయానంద యాదవ్ మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో మల్కాజ్ గిరి నుండి భారీ మెజారిటీతో రాగిడి లక్ష్మారెడ్డి గెలువబోతున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్, బీజేపీ పార్టీలు దోచుకోవాలని చూస్తున్నారని తెలిపారు. మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గంలో ఏ వార్డుకు వెళ్ళినా ఏ బస్తికి వెళ్లిన బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని చెప్పారు. మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గం నుండి లక్ష్మారెడ్డి భారీ మెజారిటీతో గెలవబోతున్నారని కాంగ్రెస్, బీజేపీలకు డిపాజిట్లు కూడా రావని చెప్పారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్ తోనే సాధ్యమని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హాయంలో పల్లెలు అభివృద్ధి చెందాయన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మండల ఎంపీపీ రజిత రాజ మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ వెంకటేశం, ప్రధాన కార్యదర్శి సుదర్శన్, రఘుపతి రెడ్డి, లింగాపూర్ మాజీ సర్పంచ్ లక్ష్మీ సంజీవ, గ్రామ శాఖ అధ్యక్షులు మల్లేష్ యాదవ్, మైసిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ కరుణాకర్, ఎల్లంపేట మాజీ ఉప సర్పంచ్ గణేష్ యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షులు రాజశేఖర్ ముదిరాజ్, నాయకులు రిషితా రెడ్డి, నవనీత, రాజిరెడ్డి, రాజు, మాజీ వార్డు సభ్యులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# జాకట దివ్యపై విచారణ షురూ

## ● సస్పెండైన ఔట్ సోర్సింగ్ ఉద్యోగి దివ్య స్టేట్మెంట్ రికార్డు ● దివ్యతో పాటు ఇంకెవరైనా ఉన్నారా...?




మేడ్చల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 29) :మేడ్చల్ పురపాలక సంఘం కార్యాలయంలో గతంలో జరిగిన నిధుల మళ్లింపు ఘటనలో పోలీసులు విచారణ షురూ చేశారు. సిటిజన్ సర్వీస్ సెంటర్ కు సంబంధించిన రూ.26 లక్షలు దారి వ ం ల్లి న ట ్ట కార్యాలయంలో జరిగిన ఆడిట్లో భయటపడింది. సిటిజన్ సర్వీస్ సెంటర్ బాధ్యతలు నిర్వహించిన ఔట్ సోర్సింగ్ ఉద్యోగిని దివ్య రూ.26 లక్షలను దారి మళ్లించినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ ఘటనలో ఇప్పటికే మున్సిపల్ ఉన్నతాధికారుల సూచన మేరకు ఔట్సోర్సింగ్ ఉద్యోగిని దివ్యను సస్పెండ్ చేశారు. దివ్యపై ఆరోపణలు రాగానే మేడ్చల్ పురపాలక సంఘం కమిషనర్ నాగిరెడ్డి మేడ్చల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా ఫిర్యాదు స్వీకరించిన మేడ్చల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అద్దాని సత్యనారాయణ జాకట దివ్యకు నోటీస్ అందజేసి సోమవారం పోలీస్ స్టేషన్ కు పిలిపించి జాకట దివ్య స్టేట్మెంట్ ను రికార్డ్ చేశారు. అసలు ఈ రూ.26 లక్షలు ఎలా దారి మళ్ళించారు...? ఈ నిధులు దారి మళ్లించిన వారిలో దివ్యతో పాటు ఇంకెవరైనా ఉన్నారా...? అనే వివరాలను సేకరించినట్లు సీఐ పేర్కొన్నారు.

# మల్కాజిగిరి ఎంపీగా పట్నం సునీతమ్మ గెలుపు ఖాయం

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొమ్మలపల్లి



శామీరేపేట, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 29) :మల్కాజిగిరి ఎంపీగా పట్నం సునీతా మహేందర్ రెడ్డి ని గెలిపించాలని,ప్రజలందరూ సునీతమ్మను ఆశీర్వదించాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మలపల్లి నరసింహులు యాదవ్ కోరారు.. సోమవారంమండల అద్యక్షులు బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, వైస్ ఎంపిపి మంద శ్రీనివాస్ రెడ్డి, గ్రామ అద్యక్షులు పూర్రెలి నర్సరెడ్డి, కాంగ్రెస్ పార్టి నాయకుల, నూతన కామిటి మెంబర్ల అద్వర్యంలో ప్రచారం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని, రానున్న రోజుల్లో మంచి అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోని సాధ్యమవుతుందన్నారు. మల్కాజ్గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో మన మండల్ నుంచి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళ కార్యదర్శి లతరెడ్డి, మండల ఎంపిటిసి అఖిలెష్ రెడ్డి, సర్పంచ్ శిల్ప యాదగిరి, మండల నాయకులు పట్ట బాల్ నర్సింహ, గుర్రం బస్వరెడ్డి, తిరుపతి రెడ్డి, శ్రీశైలం యాదవ్, తాండురి నర్సింహులు, వంగ్గ లక్ష్మారెడ్డి, కోర్రెపల్లి మహెష్, రవిందర్ నాయక్, మల్లెష్, కమ్మరి బాలక్రిష్ణ, కమ్మ్రరి ప్రవిణ్ ,గణ,కరునకర్ రెడ్డి తదితర అనుబంద సంగ్గల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గోనారు.

# బీజేపీకే ఎమ్మార్పీఎస్ మద్దతు: బక్కని రవిమాదిగ

మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఏప్రిల్ 29): బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్‌రెడ్డికే ఎమ్మార్పీఎస్ మద్దతు తెలుపుతున్నామని మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ ఇంచార్జి బక్కని రవి మాదిగ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవి మాదిగ మాట్లాడుతూ.... ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపలు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు బీజేపీకే సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని అన్నారు. జాతి పక్షన ఏబిపిడి వర్గీక రణ సాధించుకోవడానికి ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలు కలసి బీజేపీ పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని తెలిపారు. నేడు వికారాబాద్ జరగబోయే చేవేళ్ల పార్లమెంట్ ఎమార్పీఎస్ సదస్సు విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు శేఖర్ మాదిగ, మాజీ మండల అధ్యక్షుడు తొండ జంగన్న మాదిగ, ఎర్ర కృష్ణ మాదిగ, అర్జున్, రాకేష్, గణేష్, గోవర్ధన్, రాజు, కృష్ణ, మహేందర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతూన్న బక్కని రవి మాదిగ